




# ఆకాంక్ష

T/TG/2024/0523/7229/1544

తెలుగు సంచలన దిన పత్రిక



పబ్లిష్ : తెలంగాణ | గురువారం 03 -07-2025 | సంపుటి : 01 సంచిక :204 | ఎడిటర్ : పెనుగొండ సతీష్ | పేజీలు : 08 | వెల : 05 రూ /-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla





# ఒక్క నెలైనా 'అక్కడ పని చేయండి'

## ప్రైవేటు డాక్టర్లకు సీఎం రేవంత్ రిక్వెస్ట్, ఎంత మంచి ఆలోచన

- రాష్ట్రంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత
- ప్రైవేటు డాక్టర్లు సామాజిక బాధ్యతను కలిగి ఉండాలి
- ఏడాదిలో ఒక్క నెలైనా సర్కార్ దవాఖానాల్లో పని చేయాలి

మిగతాది 2 లో...

తెలంగాణలోని ప్రైవేటు డాక్టర్లకు సీఎం రేవంత్ కీలక పిలుపునిచ్చారు. ఏడాదిలో ఒక్క నెల రోజుల పాటు ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు అందించాలని కోరారు. దీని ద్వారా పేదలకు నిపుణుల సేవలు అందించడమే కాకుండా, డాక్టర్లకు ఆత్మ సంతృప్తిని ఇస్తుందన్నారు. బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆసుపత్రిని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడిన సీఎం.. రాష్ట్రంలో విద్య, వైద్యానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పారు.

**తెలంగాణ, ఆకాంక్ష :**
తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో ఉన్న అభిప్రాయాన్ని మార్చేందుకు అనేక చర్యలు

# 137 రోజుల తర్వాత జైలు నుంచి బయటకు

## వల్లభనేని వంశీని చూసి భార్య ఎమోషనల్

- వంశీమోహన్ 137 రోజుల రిమాండ్ అనంతరం విజయవాడ సబ్ జైలు నుంచి విడుదలయ్యారు
- ఆయనపై నమోదైన 11 కేసుల్లోనూ కోర్టులో ఊరట లభించడంతో ఆయన జైలు నుంచి బయటకు
- వంశీకి ముందస్తు బెయిల్ రద్దు చేయాలన్న ఏపీ ప్రభుత్వం పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది



**ఆంధ్ర ప్రదేశ్ ఆకాంక్ష :**

# తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక వెనుక కేసీఆర్

- తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడు
- కేసీఆర్ సూచనతోనే రాంచందర్‌రావు ఎంపిక
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన కామెంట్స్

**తెలంగాణ, ఆకాంక్ష :**
బీజేపీ, బీఆర్ఎస్ మధ్య డీల్ జరిగిందని.. అందులో భాగంగానే రాంచందర్ రావును బీజేపీ అధ్యక్షుడిగా

2


# ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌పై తమిళనాడులో క్రిమినల్ కేసు



**తమిళనాట ఆకాంక్ష :**
తమిళనాట రాజకీయ వేడి రగిలింది. 2026 అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో.. పార్టీలు ఇప్పటికే సమాయత్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే బీజేపీ

# విద్యార్థి ఆత్మహత్యాయత్నం, 13మంది సస్పెండ్

- మంగళగిరి ఎయిమ్స్‌లో ర్యాగింగ్
- విద్యార్థి ఆత్మహత్యాయత్నం
- 13మంది విద్యార్థుల సస్పెన్షన్
- మంగళగిరి ఎయిమ్స్‌లో ర్యాగింగ్



**ఆంధ్ర ప్రదేశ్ ఆకాంక్ష :**
మంగళగిరి ఎయిమ్స్‌లో ర్యాగింగ్ కలకలం రేపింది. సీనియర్ల వేధింపులు తట్టుకోలేక ఓ జూనియర్ విద్యార్థి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. వెంటనే స్పందించిన యాజమాన్యం అంతర్గత విచారణ జరిపి 13 మంది విద్యార్థులను సస్పెండ్ చేసింది. ముగ్గురు సీనియర్లను ఏడాదిన్నర పాటు సస్పెండ్ చేస్తూ రూ.25 వేలు జరిమానా విధించారు. మరో ఆరుగురిని ఏడాది పాటు సస్పెండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేయలేదని తెలుస్తోంది. సస్పెండైన వారిలో డీన్ కుమారుడు కూడా ఉన్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతమైన మంగళగిరి ఎయిమ్స్ (ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్)లో ర్యాగింగ్ కలకలం రేపింది. ఇటీవల ర్యాగింగ్ కారణంగా ఓ జూనియర్ విద్యార్థి ఆత్మహత్యకు ప్రయత్నించగా.. యాజమాన్యం వెంటనే స్పందించి

మిగతాది 2 లో...

# ఇందిరమ్మ ఇండ్లపై బిగ్ అప్డేట్

- ఇందిరమ్మ ఇండ్ల పథకం
- అనర్హులని తేలితే ఇండ్లు రద్దు
- మంత్రి పొంగులేటి కీలక ప్రకటన
- ఇందిరమ్మ ఇండ్లు

**తెలంగాణ, ఆకాంక్ష :**
ఇందిరమ్మ ఇళ్ల పథకంపై తెలంగాణ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఎవరైనా అనర్హులకు ఇళ్లు కేటాయించినట్లు తేలితే అవి ఏ దశలోఉన్నా రద్దు చేస్తామని స్పష్టం చేశారు. పథకంలో పూర్తి పారదర్శకతకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక, నిర్మాణ పనుల పర్యవేక్షణ బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మొత్తంగా తొలి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (%×ుణూ%) పరిధిలోని చెంచు గిరిజన కుటుంబాలకు అదనంగా 10 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు. పట్టణ ప్రాంతాలు, %+నవీజ% పరిధిలో %+%ం3 అపార్ట్‌మెంట్ల నిర్మాణంపై దృష్టి సారించారు. ఇప్పటికే 16 స్లమ్ ప్రాంతాలను గుర్తించి అక్కడి ప్రజల డిమాండ్ మేరకు అక్కడే నివాస సముదాయాలు నిర్మించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అయితే చాలా ప్రాంతాల్లో అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈ పథకంలో పారదర్శకతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, అనర్హులు అని తేలితే ఇందిరమ్మ ఇళ్లు రద్దు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని, ఇందులో ఇందిరమ్మ ఇళ్ల పథకం



మిగతాది 2 లో...

# సింగయ్య కుటుంబానికి అండగా వైఎస్ జగన్

- జగన్ పల్నాడు పర్యటన సందర్భంగా చీలి సింగయ్య అనే వ్యక్తి చనిపోయిన సంగతి మృతి
- ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేశారు.
- తాజాగా చీలి సింగయ్య కుటుంబం వైఎస్ జగన్‌ను కలిసింది



**ఆంధ్ర ప్రదేశ్ ఆకాంక్ష :**
వైఎస్ జగన్ పల్నాడు పర్యటన సందర్భంగా చీలి సింగయ్య అనే వ్యక్తి చనిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేశారు. వైఎస్ జగన్‌తో పాటు వైసీపీ నేతలపై కేసు నమోదు చేసిన పోలీసులు.. వైఎస్ జగన్‌ను ఏ2గా చేర్చారు. తాజాగా చీలి సింగయ్య కుటుంబం వైఎస్ జగన్‌ను కలిసింది.

మిగతాది 2 లో...

# పాశమైలారం ఘటన.. వెలుగులోకి సంచలన విషయాలు

- పాశమైలారం ఘటన
- సిగాచి పరిశ్రమ నిర్లక్ష్యమే కారణం
- ఎఫ్ఐఆర్‌లో సంచలన విషయాలు

**తెలంగాణ, ఆకాంక్ష :**
తెలంగాణ చరిత్రలో అత్యంత విషాదకర ఘటనల్లో ఒకటిగా నిలిచిన పాశమైలారం సిగాచి రసాయన పరిశ్రమ పేలుడు ఘటనలో

మిగతాది 2 లో...



# విద్యార్థి ఆత్మహత్యాయత్నం, 13మంది సస్పెండ్

చర్యలు తీసుకుంది. తిరుపతికి చెందిన విద్యార్థి మంగళగిరి ఎయిమ్స్‌లో వైద్య విద్యను అభ్యసిస్తున్నాడు. గత నెల 22న విద్యార్థి తన స్నేహితుడితో హాస్టల్‌లో మాట్లాడుతుండగా సీనియర్లు ర్యాగింగ్ చేశారు. ఆ వేధింపులు తట్టుకోలేక ఆ విద్యార్థి బ్లేడుతో చేయి కోసుకున్నాడు. తోటి విద్యార్థులు గమనించి అతడ్ని హుటాహుటిన ఆస్పత్రిలో చేర్పించారు.. అతడికి డాక్టర్లు సకాలంలో వైద్యం అందించడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. వెంటనే ఈ విషయం ఎయిమ్స్ ఉన్నతాధికారులకు తెలిసింది. ఈ ర్యాగింగ్ ఎపిసోడ్‌పై ఢిల్లీలోని యూజీసీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో.. వారు వెంటనే స్పందించి.. ఎయిమ్స్ అధికారులతో మాట్లాడి.. బాధ్యులైనవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ర్యాగింగ్ వ్యవహారంపై మంగళగిరి ఎయిమ్స్ యాజమాన్యం వివరణ కోరుతూ 23న మెయిల్ పంపింది. వెంటనే అంతర్గత విచారణ జరిపిన యాంటీ ర్యాగింగ్ కమిటీ ప్రాథమికంగా 15 మంది విద్యార్థులు బాధ్యులని తేల్చడంతో వారందర్ని సస్పెండ్ చేశారు. అయితేసమగ్ర విచారణలో 13 మంది విద్యార్థుల పాత్ర ఉందని తేలడంతో వారిపై చర్యలు తీసుకున్నారు. జూనియర్ విద్యార్థిని ర్యాగింగ్ చేసిన వారిలో ముగ్గురు సీనియర్ విద్యార్థులను ఏడాదిన్నర పాటు సస్పెండ్ చేసి.. రూ.25 వేలు జరిమానా విధించారు. మరో ఆరుగురిని ఏడాది పాటూ సస్పెండ్ చేసి రూ.25 వేలు జరిమానా విధించారు. మరో నలుగురిని ఆరు నెలల పాటు సస్పెండ్ చేసి..రూ.25 వేల జరిమానా విధించి హాస్టల్ కూడా ఖాళీ చేయించారు. ఇదిలా ఉంటే.. ఈ ర్యాగింగ్ ఘటనపై గత నెల 24నే పోలీసులకు ఫిర్యాదు చేశామని ఎయిమ్స్ వర్గాలు అంటున్నాయి. పోలీసులు మాత్రం తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని.. కేసు నమోదు చేయలేదన్నారు. అయితే ఈ సస్పెండైన వారిలో ఎయిమ్స్ డీన్ కుమారుడు కూడా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌పై తమిళనాడులో క్రిమినల్ కేసు



దాని మిత్రపక్షాలతో అనేక సమావేశాలు, సభలు నిర్వహిస్తోంది. వచ్చే ఎన్నికల్లో భాగస్వామ్య పక్షాలను కలుపుకుని ఎలాగైనా ఎన్నికల్లో నెగ్గాలని కమలం పార్టీ ఉవ్విళ్లూరుతోంది. ఈ నేపథ్యంలో అందివచ్చిన ఏ అవకాశాన్ని వదులుకోవడంలేదు. ముఖ్యంగా ఏపీలో ఉపయోగించిన స్ట్రాటజీని ఇక్కడ కూడా అప్లై చేయాలని భావిస్తోంది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఉన్న ఫాలోయింగ్‌ను గట్టిగా వినియోగించుకోవాలని.. బీజేపీ ఫిక్స్ అయ్యింది. అందులో భాగంగానే ఇటీవల పలు కార్యక్రమాలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను తమిళనాడుకు ఆహ్వానిస్తోంది. దీనిలో భాగంగానే ఆయన కూడా పలుమార్లు తమిళనాడులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడిన మాటలు... రాజకీయ వర్గాల్లో చర్చకు కూడా దారి తీశాయి. ప్రదానంగా ఇటీవల జరిగిన మదురై మురుగన్ భక్తుల సమ్మేళనంలో పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై క్రిమినల్ కేసు నమోదవ్వడం.. ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. పవన్‌తో పాటు తమిళనాడు బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో పాటు పలువురిపై క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయి.

## తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక వెనుక కేసీఆర్

ఎంపిక చేసినట్లు మల్లన్న ఆరోపించారు. తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ నేత ఎన్. రాంచదర్‌రావు బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. కొత్త అధ్యక్షుడి నియాకంపై చాలా కాలంగా చర్చ జరగుతోంది. రేసులో ఈటల రాజేందర్, లక్ష్మణ్, ధర్మపురి అర్వింద్ తదితరుల పేర్లు ప్రముఖంగా వినిపించగా.. అనుహ్యంగా రేసులో లేని రాంచందర్ రావు తెరపైకి వచ్చారు. పార్టీ అధిష్టానం ఆయన పేరును ఖరారు చేయటంతో తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆయన ఎంపిక వెనుక ఏపీ సీఎం చంద్రబాబు హస్తం ఉన్నట్లు ప్రచారం కూడా జరిగింది. అయితే అలాంటిదేమీ లేదని కేంద్ర హోంమంత్రి బండి సంజయ్ క్లారిటీ ఇచ్చారు. తాజాగా రాంచందర్‌రావు ఎంపిక వెనుక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హస్తం ఉందని కాంగ్రెస్ బహిష్కృత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన కామెంట్స్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం చేసుకుందని.. అందులో భాగంగానే అసలు రేసులోనేలేని రాంచందర్ రావును కొత్త కమల దళపతిగా ఎంపిక చేసినట్లు చెప్పుకొచ్చారు. కేంద్రంలో బీజేపీకి కావాల్సింది ఎంపీ సీట్లే కాబట్టి.. మద్దతు ఇచ్చేందుకు బీఆర్ఎస్ రెడీగా ఉండి ఓ డమ్మీని అధ్యక్షుడిగా చేసిందని చెప్పుకొచ్చారు. 'కిషన్ రెడ్డి- మైంహోం రామేశ్వరరావు- కేసీఆర్ ఇది ఓ లైన్‌అప్. ఈ లైన్‌అప్‌లోనే రాంచందర్ రావు గారిని వీరు ప్రపోజ్ చేసి ఉంటరు. కేసీఆర్ మీడియా కూడా రాంచందర్‌రావును హైలెట్ చేసింది. కేసీఆర్ ఆలోచన ప్రకారమే రాంచందర్ రావు నియామకం జరిగి ఉంటుంది. బీజేపీ అధికారంలోకి వచ్చే ఉద్దేశ్యం ఉంటే 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు బండి సంజయ్‌ను మార్చకుండా ఉండాల్సింది. అప్పటి వరకు బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీగా ఉన్న సినారియో.. బండి సంజయ్ మార్పుతో అనుహ్యంగా కాంగ్రెస్ రేసులోకి వచ్చింది. ఇప్పుడు బీజేపీ టార్గెట్ ఎంపీ సీట్లు. అందుకు బీఆర్ఎస్ నుంచి ఆ పార్టీకి హామీ వచ్చి ఉండొచ్చు. ఈ రాష్ట్రం వరకు వదిలేయాలని బీఆర్ఎస్ బీజేపీని కోరి ఉంటది. బీజేపీని పెద్దగా పెరగనీయకుండా అట్ల ఉంచుర్రి అని అనుకోవచ్చు. అందులో భాగంగానే రాంచందర్ రావు ఎంపిక జరిగి ఉంటుంది.' అని తీన్మార్ మల్లన్న హాట్ కామెంట్స్ చేశారు.

# 137 రోజుల తర్వాత జైలు నుంచి బయటకు

గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీమోహన్ 137 రోజుల రిమాండ్ అనంతరం విజయవాడ సబ్ జైలు నుంచి విడుదలయ్యారు. ఆయనపై నమోదైన 11 కేసుల్లోనూ కోర్టులో ఊరట లభించడంతో ఆయన జైలు నుంచి బయటకు వచ్చారు. అక్రమ మైనింగ్ కేసులో వంశీకి ముందస్తు బెయిల్ రద్దు చేయాలన్న ఏపీ ప్రభుత్వం పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. గన్నవరం మాజీ ఎమ్మెల్యే , వైసీపీ నేత వల్లభనేని వంశీ మోహన్ జైలు నుంచి విడుదలయ్యారు. వల్లభనేని వంశీపై 11 కేసులు నమోదు కాగా.. అన్ని కేసుల్లోనూ కోర్టులో ఊరట లభించింది. దీంతో విజయవాడ సబ్ జైలు నుంచి వల్లభనేని వంశీ విడుదలయ్యారు. వల్లభనేని వంశీ 137 రోజులుగా జైలులో రిమాండ్ ఖాదీగా ఉన్నారు. వల్లభనేని వంశీని ఫిబ్రవరి 13న హైదరాబాద్‌లో ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసు, దాడి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో వల్లభనేని వంశీని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ రాయదుర్గం మైహోం భుజాలో ఉన్న వల్లభనేని వంశీని అరెస్ట్ చేసిన ఏపీ పోలీసులు.. విజయవాడకు తీసుకువచ్చారు. కోర్టులో హాజరుపరిచారు. కోర్టు రిమాండ్ విధించడంతో విజయవాడ సబ్ జైలుకు తరలించారు. అప్పటి నుంచి పలు కేసులలో జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న వల్లభనేని వంశీ.. 137 రోజుల తర్వాత జైలు నుంచి బయటకు వచ్చారు. వల్లభనేని వంశీ విడుదల విషయం తెలిసి వంశీ భార్యతో పాటుగా వైసీపీ శ్రేణులు, ముఖ్య నేతలు విజయవాడ సబ్ జైలు వద్దకు చేరుకున్నారు. జైలు నుంచి బయటకు రాగానే వంశీని చూసి ఆయన భార్య ఎమోషనల్ అయ్యారు. అనంతరం వంశీతో కలిసి అక్కడి నుంచి నూజివీడు కోర్టుకు బయల్దేరి వెళ్లారు.

### వల్లభనేని వంశీకి బెయిల్.. ఎన్ని రోజుల నుంచి జైల్లో ఉన్నారంటే?

మరోవైపు నకిలీ ఇళ్ల పట్టాల కేసులో వల్లభనేని వంశీకి నూజివీడు కోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. దీంతో అన్ని కేసులలో వంశీకి బెయిల్ వచ్చినట్లైంది. దీంతో బుధవారం వల్లభనేని వంశీ రిలీజవుతారని అందరూ ముందే అనుకున్నారు. అయితే అక్రమ మైనింగ్ కేసులో వల్లభనేని వంశీకి ఏపీ హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్ మీద బుధవారం విచారణ జరిగింది. దీంతో వల్లభనేని వంశీ విడుదలపై సందేహాలు నెలకొన్నాయి. అయితే వల్లభనేని వంశీ బెయిల్ రద్దు చేసేందుకు సుప్రీంకోర్టు ఆసక్తి చూపలేదు. అయితే తమ వాదన వినకుండా ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ ఇచ్చారని సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం తరఫు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదించారు. 195 కోట్ల రూపాయల అక్రమ మైనింగ్ జరిగిందని.. దీనికి సంబంధించి సీల్డ్ కవర్లో నివేదిక ఇస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలోమైనింగ్ వాల్యుయేషన్‌పై నివేదిక ఇచ్చిన తర్వాతే చూస్తామని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. అనంతరం తదుపరి విచారణ జులై 16కు వాయిదా వేసింది. దీంతో వల్లభనేని వంశీ విడుదలకు మార్గం సుగమం కాగా.. విజయవాడ సబ్ జైలు నుంచి విడుదల అయ్యారు.

# సింగయ్య కుటుంబానికి అండగా వైఎస్ జగన్

తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో వైఎస్ జగన్‌ను సింగయ్య కుటుంబం కలిసింది. ఈ సందర్భంగా వారి బాగోగులను వైఎస్ జగన్ అడిగి తెలుసుకున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పల్నాడు జిల్లా పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి చనిపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సింగయ్య కుటుంబ సభ్యులు వైఎస్ జగన్‌ను బుధవారం కలిశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను చీలి సింగయ్య భార్య లూర్ధు మేరి, కుమారులు, కుటుంబ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ వారిని పరామర్శించారు. కుటుంబం బాగోగులు అడిగి తెలుసుకున్నారు. వైఎస్ జగన్ పల్నాడు జిల్లా రెంటపాళ్ళ పర్యటన సందర్భంగా జరిగిన ప్రమాదంలో చీలి సింగయ్య ప్రాణాలు కోల్పోయారు. పెద్ద దిక్కును కోల్పోయిన సింగయ్య కుటుంబానికి అండగా నిలిచిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.. ఇప్పటికే రూ. 10 లక్షల ఆర్థిక సాయం సింగయ్య కుటుంబానికి అందజేసింది. బుధవారం సింగయ్య కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్ జగన్.. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వైఎస్ జగన్ ఇటీవల పల్నాడు జిల్లా రెంటపాళ్లలో పర్యటించారు. అయితే జగన్ పర్యటనలో అపశ్రుతి చోటు చేసుకుంది. వైఎస్ జగన్ కారు కింద పడి చీలి సింగయ్య అనే వ్యక్తి చనిపోయాడు. దీనికి సంబంధించి వీడియో కూడా బయటకు వచ్చింది. ఈ నేపథ్యంలో పోలీసులు వైఎస్ జగన్‌తో పాటు ఇతర వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజినిపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో వైఎస్ జగన్‌ను ఏ2గా చేర్చారు. అయితే ఈ కేసును కొట్టివేయాలంటూ వైఎస్ జగన్ సహా ఇతర నేతలు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు, రాజకీయ కక్ష పూరితమైన కేసు అని.. దీనిని కొట్టివేయాలని క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను మంగళవారం విచారించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు.. వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఊరట కలిగిస్తూ నిర్ణయం తీసుకుంది. కేసు విచారణపై తదుపరి చర్యలు నిలిపివేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్టే ఇచ్చింది. అనంతరం ఈ పిటిషన్ మీద విచారణను ఏపీ హైకోర్టు రెండు వారాలు వాయిదా వేసింది. తాజాగా చీలి సింగయ్య కుటుంబ సభ్యులు వైఎస్ జగన్‌ను కలిశారు.



# 'ఒక్క నెలైనా అక్కడ పని చేయండి'

తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఇవాళ బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆసుపత్రిని (%ఖా×+ ఎశీంజూఖ్ఖుశ్రీ%) ప్రారంభించిన సీఎం.. రాష్ట్రంలోని ప్రైవేటు డాక్టర్లకు కీలక పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యతగా ఏడాదిలో ఒక్క నెల రోజుల పాటు ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు అందించాలని ప్రైవేటు డాక్టర్లను ఆయన కోరారు. ఏడాదిలో 11 నెలలు ఎక్కడ, ఎంత జీతానికి పని చేసినా.. ఒక్క నెల రోజుల పాటు సర్కార్ దవాఖానాల్లో పని చేయాలన్నారు. తద్వారా ఆత్మ సంతృప్తి మిగులుతుందని చెప్పారు. ప్రైవేటు డాక్టర్లు నచ్చిన ప్రభుత్వ ఆసుపత్రిని ఎంచుకుని నెలరోజులు పని చేయాలని సూచించారు. నిమ్స్, ఉస్మానియా వంటి ఆసుపత్రుల్లో పని చేస్తే అమూల్యమైన అనుభవం వస్తుందని అన్నారు. ఇది ప్రభుత్వ ఆరోగ్య సేవలను మెరుగుపరచడమే కాకుండా, ప్రైవేటు రంగానికి చెందిన నిపుణుల అనుభవాన్ని పేదలకు అందుబాటులోకి తీసుకురావడానికి సహాయపడుతుందని వ్యాఖ్యనించారు. రాష్ట్రంలో ఆరోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ వెల్లడించారు. ఇందులో భాగంగా నిమ్స్‌లో అదనపు బ్లాక్ నిర్మాణంతో పాటు, ఎల్బీనగర్, సనత్ నగర్‌లలో కొత్త ఆసుపత్రులను నిర్మిస్తున్నామని చెప్పారు. త్వరలో 25 కొత్త ఆసుపత్రులు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ఇది ప్రభుత్వ ఆసుపత్రుల సామర్థ్యాన్ని పెంచి, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి దోహదపడుతుందన్నారు. రాబోయే వందేళ్లలో తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందాలనే దానిపై 'తెలంగాణ రైజింగ్ – 2047' పేరుతో ఒక విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు. ఈ విజన్ డాక్యుమెంట్‌లో హెల్త్ టూరిజంకు (%ఎముశ్రీష్ట ఎశీబతీఱంవ%) అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. హైదరాబాద్ నగరం ఇప్పటికే దేశంలోనే ఒక ప్రముఖ వైద్య కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో హెల్త్ టూరిజంకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా తెలంగాణను గ్లోబల్ హెల్త్ హబ్‌గా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.

# ఇందిరమ్మ ఇండ్లపై బిగ్ అప్డేట్

కూడా సమర్థవంతంగా ముందుకు వెళ్తోందని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ నేపథ్యంలో ఒక్కో ఇందిరమ్మ ఇంటికి ఉచితంగా 40 మెట్రిక్ టన్నుల ఇసుక అందేలా చూడాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అలాగే, స్టీలు, ఇసుక, సిమెంట్ ధరలను నియంత్రించడానికి మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు. లబ్ధిదారుల ఎంపిక, ఇళ్ల మంజూరు, నిర్మాణ పనుల పర్యవేక్షణ బాధ్యత పూర్తిగా జిల్లా కలెక్టర్లదేనని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో ఎవరైనా అనర్హులని తేలితే, ఇల్లు నిర్మాణం ఏ దశలో ఉన్నా కూడా రద్దు చేయాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్లను అత్యంత పారదర్శకంగా మంజూరు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పునరుద్ఘాటించారు. ప్రతి సోమవారం నిర్మాణ పురోగతిని బట్టి నిధులు విడుదల చేస్తున్నామని ఇప్పటివరకు రూ. 98.64 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. కాగా, ఈ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందిస్తున్నారు. రూ. 5 లక్షల ఆర్థిక సహాయం నాలుగు దశల్లో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. పునాది పూర్తయిన తర్వాత రూ. 1 లక్ష, గోడలు పూర్తయ్యాక రూ. 1.25 లక్షలు, స్లాబ్ దశలో రూ. 1.75 లక్షలు, మిగిలిన పనులు పూర్తయిన తర్వాత రూ. 1 లక్ష అందిస్తారు.

# పాశమైలారం ఘటన..వెలుగులోకి సంచలన విషయాలు

40 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రమాదానికి గల కారణాలు వెలుగులోకి వస్తున్నాయి. పోలీసుల లో సంచలన విషయాలు వెలుగుచూశాయి. సిగాచి ఫ్యాక్టరీ సరైన భద్రతా ప్రమాణాలు పాటించలేదని, మెషినరీ పాతది కావడం, కనీస ప్రమాణాలు పాటించకపోవడమే ప్రమాదానికి ప్రధాన కారణాలని పేర్కొన్నారు. తెలంగాణ చరిత్రలోనే అత్యంత విషాదకర ఘటనలలో ఒకటిగా పాశమైలారం ప్రమాద ఘటన నిలిచింది. సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరు పాశమైలారం పారిశ్రామికవాడలో సిగాచి రసాయన పరిశ్రమలో జూన్ 30 సంభవించిన భారీ పేలుడు కారణంగా 40 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో ప్రాణాలతో పోరాడుతున్నారు. రిశ్రమలోని మైక్రో క్రిస్టల్ సెల్యులోజ్ డ్రైయింగ్ యూనిట్‌లో రియాక్టర్ పేలడం వల్ల ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. అయితే ఈ ఘటనపై పోలీసులు నమోదు చేసిన %ఖీ×=%లో సంచలన విషయాలు వెలుగుచూశాయి. సిగాచీ ఫ్యాక్టరీ సరైన ప్రమాణాలు పాటించట్లేదని పోలీసులు వెల్లడించారు. ఇక ప్రమాదం జరిగిన తర్వాత అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకునేందుకు కూడా ఫ్యాక్టరీలో సరైన మార్గం లేదని పేర్కొన్నారు. మెషినరీ పాతది కావడం, కనీస భద్రతా ప్రమాణాలు పాటించకపోవడమూ ప్రమాదానికి ప్రధాన కారణమన్నారు. కంపెనీ ఉద్యోగులు ఇదే విషయాన్ని యాజమాన్యం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా నిర్లక్ష్యంగా వాటినే ఉపయోగించినట్లు ఎఫ్ఐఆర్‌లో పోలీసులు వెల్లడించారు. కాగా, సిగాచి పరిశ్రమలో రియాక్టర్ పేలడం వల్ల ఈ ప్రమాదం చోటు చేసుకోగా.. పేలుడు తీవ్రతకు మూడు అంతస్తుల అడ్మినిస్ట్రేటివ్ భవనం పూర్తిగా కుప్పకూలిపోయింది. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఫ్యాక్టరీలో ఘాటైన వాసనలు వ్యాపించడంతో చుట్టుపక్కల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో దాదాపు 100కు పైగా కార్మికులు పని చేస్తున్నట్లు తెలిసింది. తాజా సమాచారం ప్రకారం ఇప్పటి వరకు 40 కార్మికులు మరణించారు. మృతుల్లో బీహార్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన కార్మికులు ఉన్నారు. చాలా మృతదేహాలు గుర్తుపట్టలేని స్థితిలో ఉండటంతో, వాటిని గుర్తించడానికి %ణచీూ% పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ ఘటనలో 35 మందికి పైగా గాయపడ్డారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌లోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. 57 మంది కార్మికులు సురక్షితంగా బయటపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాద స్థలాన్ని సందర్శించి, మృతుల కుటుంబాలకు రూ. 1 కోటి నష్టపరిహారం అందించాలని ఆదేశించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేస్తూ, ప్రధానమంత్రి నేషనల్ రిలీఫ్ ఫండ్ (%ూవీచీ=ఖీ%) నుంచి మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేలు ఎక్స్-గ్రేషియా ప్రకటించారు. సీఎం ఆదేశాల మేరకు సిగాచి కంపెనీ మృతుల కుటుంబాలకు రూ. 1 కోటి పరిహారం ప్రకటించింది. ప్రమాదం జరిగిన సిగాచి పరిశ్రమ వద్ద సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. శిథిలాల కింద ఇంకా కొందరు చిక్కుకుని ఉంటారని అనుమానిస్తున్నారు. జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, బాధితుల వివరాలను సేకరిస్తున్నారు. ప్రమాదంపై అత్యున్నత కమిటీతో విచారణ జరిపిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఘటన తర్వాత కార్మికుల భద్రతపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించడానికి పారిశ్రామిక భద్రతా నిబంధనలను కఠినతరం చేయాలని డిమాండ్లు వస్తున్నాయి.

# ఇల్లు కట్టు ఐ మేకపోతు పట్టు

- అర్హులైన పేదలకు ఇళ్లు: మంత్రి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- రెండు నెలల్లో 3500 ఇండ్లు: ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య
- మొదటి లబ్ధిదారునికి యాటపోతు , పట్టుబట్టలు బహూకరించిన బీర్ల



**యాదగిరిగుట్ట(ఆకాంక్ష న్యూస్) :** గ్రామంలో ఎవరైతే త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుని తొలి లబ్ధిదారునిగా నిలుస్తారో వారికి గృహప్రవేశం రోజున మేకపోతు, పట్టు వస్త్రాలు బహుకరిస్తానన్న మాటను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బుధవారం నిలబెట్టుకున్నారు. తన స్వగ్రామమైన సైదాపురం లో తొలిగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుని గృహప్రవేశం చేసిన ఎగ్గిడి స్వప్న బాలమల్లేష్ దంపతులకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా పట్టువస్త్రాలు, మేక పోతును బహూకరించారు. రిబ్బన్ కట్ చేసి మంత్రి గృహ ప్రవేశంలో పాల్గొన్నారు. పాలు పొంగించి, పూజలు చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిన బీ ఆర్ ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాలనలో విఫలమై ప్రజలను మోసగించిందని అన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన పద్దెనిమిది నెలల్లోనే ఇందిరమ్మ ఇళ్లు కట్టించి పేదోడి సొంతింటి కలను నిజం చేస్తోందన్నారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ వచ్చే రెండు నెలల్లోనే ఆలేరు నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి తీరుతామన్నారు. త్వరలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని చెప్పారు.

# బంగ్లాదేశ్ మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనాకు ఐసిటి ఆరు నెలల జైలు శిక్ష



**న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) :** బంగ్లాదేశ్ మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనాకు అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (%×జు%) బిగ్ షాకిచ్చింది. కోర్టు ధిక్కార కేసులో షేక్ హసీనాకు బుధవారం ఐసిటి ఆరు నెలల జైలు శిక్ష విధించింది. ఢాకా ట్రిబ్యూన్ నివేదికల ప్రకారం, చైర్మన్ జస్టిస్ ఎండీ గోలం మోర్తుజా మోజుందర్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. దాదాపు ఏడాది క్రితం బంగ్లాదేశ్ నుండి పారిపోయి ఇండియాలో తలదాచుకుంటున్న హసీనాను దోషిగా నిర్ధారించింది. హసీనాతో పాటు, గైబంధలోని గోబిందగంజ్‌కు చెందిన షకీల్ అకాండ్ బుల్బుల్‌కు కూడా ఇదే కేసులో రెండు నెలల జైలు శిక్ష విధించబడింది. 2024 జూన్, జూలై, ఆగస్టులో దేశవ్యాప్తంగా జరిగిన నిరసనలపై క్రూరంగా అణచివేసిన ఘటనలో హసీనా పాత్ర ఉందని, ఆమెపై ఐసిటి మానవత్వానికి వ్యతిరేకంగా నేరాల అభియోగం మోపింది. చీఫ్ ప్రాసిక్యూటర్ మొహమ్మద్ తాజుల్ ఇస్లాం, అతని బృందం.. తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన సామూహిక నిరసనలపై జరిగిన దాడి వెనుక హసీనా ప్రధాన ప్రేరేపకురాలిగా ఆరోపించారు. కాగా, గతేడాది జూలై 15, ఆగస్టు 15 మధ్య హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా అల్లరిమూకలు దాడులకు పాల్పడ్డారు. ప్రధాని హసీనా నివాసంపై కూడా నిరసనకారులు దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడులకు ముందే ఆమె ప్రత్యేక విమానంలో బంగ్లాదేశ్ నుంచి పారిపోయి ఇండియాకు వచ్చింది. ఆ సమయంలో బంగ్లాదేశ్ లో పెద్ద ఎత్తున హింసకాండ జరిగింది. అల్లరిమూకల దాడుల్లో దాదాపు 1400 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.

# సుప్రీంకోర్టు సిబ్బంది నియామకాల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు చారిత్రక నిర్ణయం

## హర్షం వ్యక్తం చేసిన బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తర్వాత తొలిసారిగా అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు సిబ్బంది నియామకాలు మరియు పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను అధికారికంగా అమలు చేయడం ఒక చారిత్రక, ప్రగతిశీల నిర్ణయమని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ పేర్కొన్నారు. భారత సుప్రీంకోర్టు తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయాన్ని బిజెపి ఎస్సీ మోర్చా హృదయపూర్వకంగా స్వాగతిస్తోందన్నారు. గత 75 ఏళ్లుగా అమలుకాకుండా ఉన్న కోటా విధానాన్ని, ఇప్పుడు పునరుద్ధరించడం చారిత్రక ఘట్టం. %బాజ%లకు 15% రిజర్వేషన్, %బాు%లకు 7.5% రిజర్వేషన్ కల్పించడం సామాజిక న్యాయం, సమాన ప్రాతినిధ్యం దిశగా గొప్ప ముందడుగు. భారతీయ జనతా పార్టీ ఎప్పటికీ సామాజిక న్యాయం కోసం కట్టుబాటుగా నిలుస్తోంది. బలహీన, పీడిత వర్గాలు, దళితులకు రాజకీయ మరియు ఆర్థిక ప్రాతినిధ్యం పెరగాలని బిజెపి నిరంతరం కృషి చేస్తోంది. ప్రస్తుతం మోదీ మంత్రివర్గంలో 10 మంది ఎస్సీ వర్గానికి చెందిన మంత్రులు, ఐదుగురు షెడ్యూల్డ్ ట్రైబ్స్ (%బాు%) వర్గానికి చెందిన మంత్రులు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, బోర్డులు, యూనివర్సిటీల్లో ఎస్సీ, ఎస్టీలకు గణనీయమైన ప్రాతినిధ్యం లభిస్తోంది. దళిత సామాజిక వర్గానికి చెందిన రామ్‌నాథ్ కోవింద్ ను , అనంతరం ఆదివాసీ సమాజానికి చెందిన ద్రౌపది ముర్ము ను రాష్ట్రపతిగా చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీ గారిదే నన్నరు .మోదీ ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో, కార్పొరేట్ బోర్డుల్లో, విశ్వవిద్యాలయాల గవర్నింగ్ కౌన్సిల్లలో ఎస్సీ, ఎస్టీలకు ప్రాతినిధ్యం పెరిగింది. భారతీయ రాజ్యాంగ విలువలకు అనుగుణంగా, అత్యున్నత న్యాయ వ్యవస్థ రిజర్వేషన్లను తన కార్యాలయాల్లో అమలు చేయడం ఎంతో విశిష్టమైన, చారిత్రక పరిణామమన్నారు.

# ఏజేఎల్ కు పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతలు నకిలీ లావాదేవీలు జరిపారు

## ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సంచలన ఆరోపణలు




**న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) :** నేషనల్ హెరాల్డ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సోనియా, రాహుల్ గాంధీలకు సంబంధమున్న అసోసియేటెడ్ జనరల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతలు నకిలీ లావాదేవీలు జరిపారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆరోపించింది. బుధవారం న్యూఢిల్లీ కోర్టులో ఈడీ తరఫు న్యాయవాది అదనపు సోలిసిటర్ జనరల్ వి. రాజు తన వాదనలు వినిపించారు. చాలా ఏళ్లుగా వీరు మోసపూరితంగా ఇలా అద్దె చెల్లించారన్నారు. అందుకు సంబంధించిన రశీదులను వీరు తయారు చేశారని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతల సూచనల మేరకే ఈ నగదును వీరు ఇలా ఏజేఎల్‌కు బదిలీ చేశారని కోర్టుకు విన్నవించారు. ఇదే తరహాలో.. అంటే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల సూచనల మేరకు అడ్వర్టైజ్‌మెంట్ నిధులు సైతం దారి మళ్లించారని వివరించారు. ఇటువంటి మోసపూరిత మార్గాల ద్వారా వచ్చిన ఆదాయం నేరమని ఈడీ తరఫు న్యాయవాది ఈ సందర్భంగా కోర్టుకు స్పష్టం చేశారు. ఇక ఈ కేసులో దాతలను సైతం ఈడీ ఇప్పటికే ప్రశ్నించిందని గుర్తు చేశారు. అలాగే సీనియర్ నేతలను సైతం విచారించిందని చెప్పారు. అలాగే షేర్ల బదిలీపై ప్రశ్నించాల్సి ఉందన్నారు. సుమన్ దుబే షేర్లను సోనియా గాంధీకి, ఆస్కార్ ఫెర్నాండేజ్ షేర్లను రాహుల్ గాంధీకి బదిలీ చేశారన్నారు. కానీ ఆ తర్వాత ఈ షేర్లను ఆస్కార్ ఫెర్నాండెజ్‌కు తిరిగి బదిలీ చేశారని సోదాహరణగా కోర్టుకు ఆయన వివరించారు. ఇవన్నీ నకిలీ లావాదేవీలని న్యాయవాది వి రాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అయితే 2015 వరకు ఇద్దరు వ్యక్తులు మాత్రమే ఈ సంస్థ ద్వారా లబ్ధి పొందారని.. వారిద్దరు సోనియా, రాహుల్ గాంధీలు మాత్రమేనని కోర్టుకు న్యాయవాది వి. రాజు తెలిపారు.

# పరామర్శల పేరుతో ప్రదర్శనలు చేసి ప్రజల ప్రాణాలుతీ స్తున్నారు

## టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**అమరావతి(ఆకాంక్ష న్యూస్) :** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై సీనియర్ ఎమ్మెల్యే, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. వైసీపీ నేతల ఆలోచనలే దుర్మార్గమని మండిపడ్డారు. ఆ పార్టీ నేతలకు ఏమైందో తెలియడం లేదన్నారు. జగన్ పరామర్శల పేరుతో ప్రాణాలు తీస్తున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అప్పుడేమో భద్రత లేదన్నారు... ఇప్పుడు పోలీసులు అనుమతిచ్చినా కోర్టుకెళ్లారు. పరామర్శల పేరుతో ప్రదర్శనలు చేసి ప్రజల ప్రాణాలు తీస్తారు. దానికి పోలీసుల వైఫల్యమని నెపం పెడతారు. జాగ్రత్తలు తీసుకుంటుంటే రాజకీయం చేస్తారు. వైసీపీ నేతల ఆలోచనలే దుర్మార్గం. అసలు ఈ రప్పా రప్పా పార్టీ నాయకులకు ఏమైందో అర్థం కావడం లేదు. ఏదో కన్ఫ్యూజన్‌లో ఉన్నట్టు అనిపిస్తోంది. నెల్లూరులో జగన్ దిగడానికి హెలిప్యాడ్‌కు ముందుగానే అనుమతులు ఇచ్చినా హైకోర్టును ఆశ్రయించడం విచిత్రంగా ఉంది. రెంటపాళ్ల పర్యటనలో చోటు చేసుకున్న ఘటనల నేపథ్యంలో వైసీపీ నేతలు ఎంపిక చేసిన ప్రదేశాలకు ప్రత్యామ్నాయంగా జైలుకు దగ్గరలో అనుమతి ఇచ్చారు. ఏదో ఒక ఇష్యూ క్రియేట్ చేసి సానుభూతి పొందడానికే హైకోర్టుకు వెళ్లినట్టుగా ఉంది. జగన్ రెడ్డి హెలికాప్టర్‌లో దిగితే కూటమి ప్రభుత్వానికి కొంపేమి మునగదు కదా. బెట్టింగ్ రాయుడి పరామర్శకు రెంటపాళ్లకు వెళ్లి మూడు ప్రాణాలను బలితీసుకున్నారు. అక్కడ పోలీసులు భద్రత కల్పించలేదని విమర్శలు గుప్పించారు. ఇప్పుడు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటుంటే సానుభూతి కోసం కోర్టుకు వెళుతున్నారు. ప్రజల ప్రాణాలను రక్షించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని గుర్తుంచుకోండి. ఓ వైపు వాతావరణం అనుకూలంగా లేదని పర్యటన వాయిదా వేసుకుని మరోవైపు హైకోర్టును ఆశ్రయించడం విడ్డూరంగా ఉంది' అంటూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ట్వీట్ చేశారు.

# సరికొత్త నిబంధనలతో భూ సమీకరణకు కొత్త చట్టం రూపకల్పన

- మార్గదర్శకాలకు త్వరలోనే ప్రతిపాదనలు
- విస్తరిత హెచ్‌ఎండీఏ పరిధిలో అమలు

**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** భూ సమీకరణ పథకం (ల్యాండ్ పూలింగ్ స్కీమ్)కు మరిన్ని సంస్కరణలను జోడించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. విస్తరిత హెచ్‌ఎండీఏ(%నవీణా%) పరిధిలో అమలు చేయనుంది. భూ సమీకరణ పథకం-2017తో ఆశించిన ప్రయోజనాలు నెరవేరకపోవడంతో ఆస్థానంలో సరికొత్త చట్టాన్ని తీసుకురావాలని భావిస్తోంది. సరికొత్త నిబంధనలు, మార్గదర్శకాలతో ల్యాండ్ పూలింగ్ ఏరియా డెవలప్‌మెంట్ (ఎల్‌పీఏడీ) అనే ముసాయిదా చట్టాన్ని తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఇందుకు అవసరమైన మార్గదర్శకాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయడానికి ఓ కన్సల్టెన్సీని నియమించేందుకు హెచ్‌ఎండీఏ టెండర్లను ఆహ్వానించింది.

### పట్టాభూములకే అవకాశం

అభివృద్ధి అనేది ఒకే ప్రాంతానికి పరిమితమవ్వకుండా ఔటర్ అవతల మినీ నగరాలు, టౌన్‌షిపలను తీసుకొచ్చేందుకు అప్పటి ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ స్కీమ్-2017 తీసుకువచ్చింది. అయితే దానికి ఆశించిన స్పందన రావడం లేదు. ఉప్పల్ భగాయత్ లేఅవుట్‌ను 733 ఎకరాలతో ల్యాండ్ పూలింగ్ స్కీమ్‌లో భాగంగా ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టగా, అదే తరహాలో స్వరాష్ట్రంలోనూ ఎనిమిదేళ్ల క్రితం తీసుకొచ్చారు. నాటి చట్టం ప్రకారం ఇన్ముల్ నర్వ (95 ఎకరాలు), లేమూరు (84 ఎకరాలు)లో లే అవుట్‌లు అభివృద్ధి చేయగా, ప్రతాపసింగారం (110 ఎకరాలు)లో పనులు చేపట్టాల్సి ఉన్నది. ఈ స్కీమ్ వచ్చిన ఎనిమిదేళ్లలో మూడు ప్రాంతాల్లో 289 ఎకరాలే సేకరించారు. 2017లో ఉన్న కొన్ని నిబంధనలు ప్రభుత్వానికి, రైతులకు ఇబ్బందికరంగా మారాయి. కేవలం పట్టా భూములకే అవకాశం కల్పించారు. అసైన్డ్, సీలింగ్ భూములు సేకరించే అవకాశం లేదు.

# ఘనంగా కోటి పార్థివలింగార్చన మహోత్సవం



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** సికింద్రాబాద్ రామంతపూర్ శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో శ్రీ వాసుదేవ సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మీ సౌభాగ్యవతి శారద రాజేశ్వర్ దంపతుల ఆధ్వర్యంలో సులోచన మహిళా బృందం సహకారము తో కోటి పార్థివలింగార్చన మహోత్సవము అత్యంత వైభవముగా జరిగినది . ముందుగా దీపారాధన, కలశస్థాపన ,గణపతి ,గౌరీపూజ ,నవగ్రహ ఆరాధన ,మరియు భక్తులు పుట్టమన్ను చేత 108 పార్థివ లింగములు చేసి ఆ శివలింగాలకు పంచామృత అభిషేకము రుద్రాభిషేకము, భస్మార్చన , పుష్పార్చన ,బిల్వార్చన, ధూప దీప నైవేద్యములతో పూజ చేసిరి. శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి మరియు బాసర శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధా శ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాథ శర్మ పూజాది కార్యక్రమములు చేయించిమాట్లాడుతూ బాసర క్షేత్రంలో 12 జ్యోతిర్లింగాల దేవాలయం ఈశాన్య భాగమున కోటి పార్థివలింగ స్తూపము నిర్మించినామని అందులో కోటి (పార్థివ)శివలింగములను స్థాపన చేయ దలచినామని , కోటిలో 90 లక్షల శివలింగాలను భక్తులతో చేయించడం, స్థాపన చేయడము జరిగినదని ,ఇంకా 10 లక్షలు లింగాలు చేయవలసి ఉన్నదని మరియు ఆసక్తి గల మహిళా బృందం వారు7416770841 సంప్రదించి వారి వివరాలు తెలిపినచో పుట్టమన్ను ఉచితముగా ఇచ్చి మీతో శివలింగాలు మరియు పూజ కార్యక్రమాలు చేయించి అట్టి లింగములను కోటి పార్థివలింగ స్తూపం యందు నిక్షిప్తం చేయబడును అని శర్మతెలిపినారు.. ఈ కార్యక్రమంలో శ్రీ వాసుదేవా సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మీ సౌభాగ్యవతి శారదా రాజేశ్వర్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రదోషకాల శివార్చన పార్థివలింగార్చన మిక్కిలి గొప్పదని దాని ప్రాశస్త్యం గురించి చెప్పినారు.. మరియు బాసర సరస్వతీ స్తూప పార్థివ లింగస్తుప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిర వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథశర్మ ను నిర్వాహకులు సన్మానించారు. శ్రీ సులోచన, తేజస్విని, శివపార్వతి ,నిహారిక ,రజని ,పుష్ప ,సులోచన, కృష్ణవేణి ,భాగ్యలక్ష్మి ,సరళ, సునీత , పారిజాతం ,రాణి , మమత ,తదితరులు ద్వాదశ జ్యోతిర్లింగ మందిరమునకు సహకరిస్తామని అన్నారు.

# కృష్ణా నదిలో నీటి వాటాపై సీఎం రేవంత్ రెడ్డి అబద్దపు ప్రచారం

## 299 టీఎంసీలకు బీఆర్ఎస్ ఒప్పుకున్నది అని ఎవరైనా అంటే నాలుక చీరేస్తాం

### మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజం



తెలంగాణ బ్యూరో (ఆకాంక్ష న్యూస్) : కృష్ణా నదిలో నీటి వాటాపై సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అబద్ధపు ప్రచారంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కృష్ణాలో 299:512 టీఎంసీల ద్రోహం కాంగ్రెస్ పార్టీదే అని ధ్వజమెత్తారు. 299 టీఎంసీలకు బీఆర్ఎస్ ఒప్పుకున్నది అని ఎవరైనా అంటే నాలుక చీరేస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.తెలంగాణకు పట్టిన అబద్దాల వైరస్ ఈ రేవంత్ రెడ్డి. అబద్దాల వైరస్‌కు విరుగుడు బీఆర్ఎస్ అనే టీకా ఉందన్నారు హరీశ్‌రావు. బయట వాళ్లకు సద్దులు కడుతూ ఇంటి మనిషిపై నిందలు వేస్తున్నడు రేవంత్ రెడ్డి. తెలంగాణ సాధించింది కేసీఆర్, సెక్షన్ 3 సాధించి కృష్ణాలో నీటి వాటా సాధించేందుకు కృషి చేశారు కేసీఆర్. 299:512 హక్కుల విషయంలో కేసీఆర్, హరీశ్ రావు సంతకం పెట్టిండు అని చూపిస్తవా, నేను పదవికి రాజీనామా చేస్తా అని సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు సవాల్ విసిరారు.గోదావరిలో 968 టీఎంసీలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అయితే, కృష్ణాలో 299:512 ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదే కదా..? 2013 నవంబర్ 18న నాడు ఉమ్మడి ఏపీ జస్టిస్ శ్రీ కృష్ణ కమిటికి రిపోర్టు ఇచ్చింది. ఇదే రిపోర్టును శాసనసభలోనూ పెట్టారు. తెలంగాణకు కృష్ణాలో 299, ఏపీకి 512 ఇచ్చినం అని ఉంటుంది. ఎవరు మరణ శాసనం రాశారు తెలంగాణ నీటి హక్కులకు.మీ చేతగాని తనం, అడుగులకు మడుగులొత్తడం వల్ల 299 వాటా పరిమితం అయ్యింది. అన్ని డ్యాక్యుమెంట్లు విడుదల చేసేందుకు నేను సిద్ధం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.తెలంగాణ నీటి హక్కులు కాపాడంలో మీడియా క్రియాశీలక పాత్ర పోషించాలని చేతులెత్తి మొక్కుతున్నా. అడ్ హక్కు, ఫైనల్ అవార్డుకు తేడా తెలియని అజ్ఞాని రేవంత్ రెడ్డి. 2015 జున్ 26లో చేసుకున్న అగ్రిమెంట్ తాత్కాలిక ఒప్పందం అని లేఖలో ఉంటుంది. మీ ముద్దుల అడ్వైజర్ ఆదిత్యానాథ్ సంతకం పెట్టిండు. ఆయనే ఇప్పుడు నీ అడ్వైజర్. తెలంగాణ హక్కులకు ఆనాడు వ్యతిరేకంగా మాట్లాడిండు. తెలంగాణ హక్కులను కాలరాసిన వ్యక్తిని సలహాదారుడిగా పెట్టుకున్నవు. బాబు చెప్పు చేతుల్లో ఉన్నవా, తెలంగాణకు పని చేస్తున్నవా. గురుదక్షిణ చెల్లించాలనే తపనే తప్ప నీకు తెలంగాణ నీటి ప్రయోజనాలు పట్టవు. కేఆర్ఎంబికి ప్రాజెక్టులు అప్పగించాలని జోషి అంటే, లేదు లేదు అప్పగించాలని చెప్పిన వ్యక్తి ఆదిత్యా నాథ్ దాస్. అలాంటి వ్యక్తిని సలహాదారుడిగా పెట్టుకున్నడు. ఈ తాత్కాలిక ఒప్పందంపై సంతకం ఎవరు పెట్టారు మీ సలహాదారుడు.కానీ రేవంత్ రెడ్డి నేను పెట్టిన, కేసీఆర్ పెట్టిండు అంటుండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.జులై 14, 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం. రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసింది, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కేంద్రాన్ని కోరినం. తెలంగాణ పట్ల మా చిత్తశుద్ధికి, నిజాయితీకి నిదర్శనం ఇది. 299 కాక, 581 టీఎంసీలు మాకు కావాలని, ఈ లెక్కంత తేలాలంటే ట్రిబ్యునల్ వేసి పంచాలని 22 పేజీల లేఖ రాసినం. 299ని మేం ఒప్పుకోలేదు. ఇది కాంగ్రెస్ పార్టీ రాసిన మరణ శాసనం. తాత్కాలిక ఒప్పందాన్ని చూపి శాశ్వత ఒప్పందం అని అబద్దాలు చెబుతున్నడు రేవంత్ రెడ్డి. 299 లెక్కుకు ద్రోహి ఆదిత్యానాథ్ దాస్, అయన పెట్టిందే ఈ రాచపుండు. ట్రిబ్యునల్ వేయడంలో ఆలస్యం అవుతుందని మొదటి అపెక్స్ కౌన్సిల్ 2016లో చెప్పినం. రెండో అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ లో అడిగితే షెకావత్ సుప్రీం కోర్టులో కేసు వాపస్ తీసుకోవాలని చెప్పిండు. అప్పుడు కేసు విత్ డ్రా చేసుకొని, సెక్షన్ 3ని సాధించింది బిఆర్ఎస్. 299 శాశ్వత ఒప్పందం మేము చేసుకుంటే, సెక్షన్ 3 ఎందుకు అడిగాము, అపెక్స్ కౌన్సిల్ ఎందుకు పోయాము, ఎందుకు సుప్రీంకు పోయాము. సెక్షన్ 3పై తెలంగాణ వాదనలు ముగింపు దశలో ఉన్నాయి. 2025లో ఈ ఏడాది 763 టీఎంసీలు మనకు వచ్చే అవకాశం ఉంది. ఈ అమాయక చక్రవర్తి 500 టిఎంసీలు చాలు అని అన్నడని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# ఇటీవల దేశంలో ఆందోళన కలిగిస్తున్న ఆకస్మిక మరణాలు

## ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదు

### స్పష్టం చేసిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) : దేశంలో ఇటీవలే ఆకస్మిక మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. చిన్న పిల్లల నుంచి యుక్త వయసువారు, వృద్ధులు ఇలా వయసుతో సంబంధం లేకుండా అకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోతున్నారు. డ్యాన్స్ చేస్తూ, ఆటలు ఆడుతూ ఇలా అప్పటి వరకూ బాగానే ఉన్న వాళ్లు.. ఒక్కసారిగా కళ్లముందే కుప్పకూలి ప్రాణాలు వదులుతున్నారు. ఎక్కువగా గుండెపోటుతోనే మరణాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా కొవిడ్ అనంతరం ఈ మరణాలు అధికమయ్యాయి. దీంతో కొవిడ్ వ్యాక్సిన్ల వల్లే ఈ మరణాలు సంభవిస్తున్నాయంటూ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అనుమానాలపై కేంద్రం తాజాగా స్పష్టతనిచ్చింది. ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలే కారణమంటూ సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు భారత వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్), ఢిల్లీ ఎయిమ్స్ సంయుక్తంగా లోతైన అధ్యయనాన్ని చేపట్టాయి. ఈ పరిశోధనలో భాగంగా కొవిడ్ నుంచి కోలుకున్న తర్వాత మరణించిన పలు కేసులను శాస్త్రవేత్తలు క్షుణ్ణంగా విశ్లేషించారు. వారి ఆరోగ్య నేపథ్యం, వ్యాక్సినేషన్ వివరాలు, ఇతర వైద్య సంబంధిత అంశాలను పరిశీలించారు.



ఈ అధ్యయనంలో ఆకస్మిక మరణాలకు ప్రధాన కారణం బాధితులకు ముందు నుంచే ఉన్న అనారోగ్య సమస్యలే అని తేలింది. దాదాపు నెలరోజులపాటూ జరిపిన ఈ అధ్యయనంలో జన్యుపరమైన లోపాలు, తీవ్రమైన అనారోగ్య సమస్యలే కారణమని నిర్ధరణ అయ్యింది. వ్యాక్సిన్ల వల్ల కలిగే దుష్ప్రభావాల కారణంగా ఈ మరణాలు సంభవిస్తున్నాయనడానికి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లభించలేదని నివేదిక పేర్కొంది.

# శివగంగా అజిత్ కూమార్ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి స్టాలిన్ క్షమాపణలు



చెన్నై(ఆకాంక్ష న్యూస్) : శివగంగా అజిత్ కూమార్ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి స్టాలిన్ ఫోన్ చేశారు. అజిత్ కూమార్ తల్లికి సిఎం క్షమాపణలు చెప్పారు. జరగకూడని ఘటన జరిగిందని, ఆమెను ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఘటనకు కారణం అయిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే వారందరినీ అరెస్టు చేయించామని, కుటుంబానికి అండగా ఉంటానని సిఎం హామీ ఇచ్చారు. అజిత్ కుమార్ లాకప్ డెత్ కేసును సిబిఐకి బదిలీ చేస్తూ తమిళనాడు సర్కార్ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నాయి. లాకప్ డెత్ కేసులో తమిళనాడు ప్రభుత్వ తీరును హైకోర్టు తప్పుబట్టిన విషయం తెలిసిందే. లాకప్ డెత్ కేసులో ఐదుగురు పోలీస్ అధికారులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.తిరుప్పవనమ్‌లోని శివగంగాలో ఓ దేవాలయంలో అజిత్ కుమార్(27) సెక్యూరిటీ గార్డుగా పని చేసేవాడు. బంగారు ఆభరణాలను అజిత్ ఎత్తుకెల్లాడనే అనుమానం అతడిని పోలీసులు అదుపులోకి తీసుకొని చితకబాదారు. అజిత్‌ను నిర్మానుష్య ప్రదేశానికి పోలీసులు లారీలతో తీవ్రంగా కొట్టడంతో దెబ్బలు తాళలేక ఘటనా స్థలంలోనే చనిపోయాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో పోలీసుల తీరుపై నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హెల్త్ టూరిజం హబ్‌గా మారిన తెలంగాణ రాష్ట్రం :ముఖ్యమంత్రి రేవంత్

తెలంగాణ బ్యూరో (ఆకాంక్ష న్యూస్) : తెలంగాణ రాష్ట్రం హెల్త్ టూరిజం హబ్‌గా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. 66 దేశాల నుంచి వచ్చే రోగులకు వైద్య సేవలందించే స్థాయికి ఎఐజి చేరుకుందని ప్రశంసించారు. ఎఐజి చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో సత్కారించాలని డిమాండ్ చేశారు. అ తెలంగాణ ముఖ్యమంత్రి తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. బుధవారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన ఎఐజి ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎఐజి ఆస్పత్రి సేవలు ఇంకా విస్తరించాలని, హెల్త్ టూరిజంలో ప్రభుత్వానికి నాగేశ్వర్ రెడ్డి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.దేశంలో తయారయ్యే బల్క్ డ్రగ్‌లో 35 శాతం హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతుందని రేవంత్ వెల్లడించారు. ఐడిపిఎల్ మాజీ ఉద్యోగుల కృషితోనే ఫార్మారంగం అభివృద్ధి చెందిందని ప్రశంసించారు. క్యాన్సర్ చికిత్సలో నోరి దత్తాత్రేయ సలహాలు, సూచనలు తీసుకుంటున్నామని, క్యాన్సర్ వల్ల మహిళలు ఎక్కువగా ఇబ్బంది పడుతుండడంతో వారి ఆరోగ్య వివరాలు నమోదు చేస్తామని రేవంత్ స్పష్టం చేశారు. సామాజిక బాధ్యతగా ఏడాదిలో ఒక్క నెల రోజులు ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్యులు పని చేయాలని కోరారు. జనని మిత్ర యాప్ పేద రోగులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నిమ్స్‌లో అదనపు బ్లాక్, ఎల్‌బి నగర్, సనత్‌నగర్‌లో ఆస్పత్రులు నిర్మిస్తున్నాని సిఎం తెలియజేశారు. మిస్ వరల్డ్ వనితలను ఎఐజి ఆస్పత్రి సందర్శించాలని తాను సూచించానని పేర్కొన్నారు.



# భారీగా తగ్గనున్న నిత్యావసర ధరలు..





న్యూడిల్లీ(ఆకాంక్ష న్యూస్) : 12 శాతం శ్లాబ్‌లో మార్పులు తీసుకువస్తే కేంద్ర ప్రభుత్వంపై వేల కోట్ల భారం పడనుంది. దాదాపు 40 వేల కోట్ల నుంచి 50 వేల కోట్ల ఆర్థిక భారం పడనుంది.దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పబోతోంది. పలు నిత్యావసర వస్తువులపై ఉన్న గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్‌ను తగ్గించనుంది. 12 శాతం జీఎస్టీ స్లాబ్‌ను తొలగించాలని కేంద్రం భావిస్తోందట. అలా కుదరకపోతే 12 శాతాన్ని 5 శాతానికి కుదించాలని చూస్తోందట. ప్రస్తుతం 12 శాతం జీఎస్టీ స్లాబ్‌లో దిగువ, మధ్య తరగతి కుటుంబాల వారు ఉపయోగించే నిత్యావసర వస్తువులు అధికంగా ఉన్నాయి. ప్రభుత్వం వాటి జీఎస్టీలో మార్పులు తీసుకువస్తే.. ఆ వస్తువుల ధరలు భారీగా తగ్గనున్నాయి.

### ప్రభుత్వం వేల కోట్ల భారం..

12 శాతం శ్లాబ్‌లో మార్పులు తీసుకువస్తే కేంద్ర ప్రభుత్వంపై వేల కోట్ల భారం పడనుంది. దాదాపు 40 వేల కోట్ల నుంచి 50 వేల కోట్ల ఆర్థిక భారం పడనుంది. అయినప్పటికి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కేంద్రం ఈ మార్పుకు శ్రీకారం చుట్టబోతోంది. వస్తువుల వినియోగాన్ని మరింత పెంచే ఆలోచనతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోబోతోంది. వస్తువుల ధరలు తగ్గితే.. అమ్మకాలు పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది. అమ్మకాలు పెరిగితే.. జీఎస్టీ వసూళ్లు కూడా పెరుగుతాయని అనుకుంటోంది. ఇక, జీఎస్టీలో మార్పుల గురించి కొద్దిరోజుల క్రితమే ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ హింట్ ఇచ్చారు. మధ్య తరగతి కుటుంబాలకు ఊరట నిచ్చేలా జీఎస్టీలో మార్పులు ఉంటాయని చెప్పారు.

# భోజనంలో బొద్దింక కాదు వెంట్రుక వచ్చింది: హెూంమంత్రి అనిత



అమరావతి(ఆకాంక్ష న్యూస్) : తన ఆహారంలో బొద్దింక వచ్చిందన్న ప్రచారంపై ఎపి హెూంమంత్రి అనిత స్పందించారు. తన భోజనంలో చిన్న తల వెంట్రుక కనిపించిందని, తన భోజనంలో బొద్దింక వచ్చిందని వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వైసిపి సోషల్ మీడియా పేజీలలో ఫేక్ వార్తలను ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంపై బురద చల్లాలని వైసిపి నేతలు చూస్తున్నారని అని ధ్వజమెత్తారు. గత ఐదేళ్లలో వైసిపి మంత్రులు ఎమ్మెల్యేలు కనీసం ఒక్క హాస్టల్ నైనా తనిఖీ చేశారా? అని నిలదీశారు.తాము చిత్తశుద్ధితో పని చేస్తున్నాని, కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా తొలి అడుగు కార్యక్రమం చేపట్టామని వివరణ ఇచ్చారు. వైసిపి నేతలలో మానవత్వం అనేది ఎక్కడా కనిపించడం లేదని, అధికారంలోకి రావాలని సిఎం కూర్చీలో కూర్చోవాలని వైసిపి అధినేత జగన్ అలోచన చేస్తున్నారని అనిత దుయ్యబట్టారు. పాయకరావు పేట బిసి బాలికల కాలేజీ హాస్టల్‌ను హెూంమంత్రి అనిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి మెనూ పాటించడంలేదని, వార్డెన్ అందుబాటులో ఉండలేదని, హాస్టల్ సెక్యూరిటీ గార్డు, వార్డున్‌ను హెూంమంత్రి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.

# శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతున్నవరద నీరు



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : శ్రీశైలం జలాశయానికి వరద నీటి ప్రవాహం కొనసాగుతూనే ఉన్నది. జూరాల నుంచి శ్రీశైలానికి 83.224 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. అదే విధంగా జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా ప్రస్తుతం ప్రస్తుత నీటిమట్టం 875.2 అడుగులు ఉండగా పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215.8 టీఎంసీలు కాగా ప్రస్తుతం 164.7 టీఎంసీలు ఉన్నాయి. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాలో విద్యుదుత్పత్తి కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ ఉత్తత్తి చేసి35,315 క్యూసెక్కులు దిగువన ఉన్న నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.

# మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర తేదీలు ఖరారు



ములుగు(ఆకాంక్ష న్యూస్) : తెలంగాణ కుంభమేళగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర తేదీలు ఖరారు అయ్యాయి. మేడారంలో సమ్మక్క, సారాలమ్మ మహా జాతర తేదీలను అక్కడి పూజారుల సంఘం ప్రకటించింది. 2026 జనవరి 28వ తేదీన(బుధవారం) శ్రీ సారాలమ్మ దేవత, 29న సమ్మక్క దేవతలు (గురువారం) వారివారి గద్దెల మీదకు చేరుకుంటారు. 30వ తేదీన (శుక్రవారం) మొక్కులు చెల్లించుట, 31వ తేదీన (శనివారం) సమ్మక్క, సారలమ్మ వనదేవతలు, గోవింద రాజు, పగిడిద్దరాజు దేవుళ్లు వన ప్రవేశం చేయడం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పూజారులు నిర్ణయించారు.

# ఎన్డీయే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు జెట్ స్పీడ్ లో అమలు చేస్తోంది:ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

- వింఛిపేటలో సుపరిపాలనలో తొలి అడుగు ప్రారంభించిన ఎంపీ కేశినేని చిన్ని
- 55వ,50 వ డివిజన్లలో ఇంటింటికి వెళ్లి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించిన ఎంపీ
- తల్లికి వందనంతో విద్యార్థుల కుటుంబాల్లో ఆనందం
- త్వరలో పీ4 లింక్ ద్వారా మహిళలకు ప్రతి నెల రూ.1500 భృతి
- ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను షర్కిష్కరించేందుకు చర్యలు తీసుకున్న ఎంపీ కేశినేని చిన్ని
- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన
- ఎంపీ కేశినేని శివనాథ్ కి ఘనస్వాగతం పలికిన టిడిపి శ్రేణులు, ప్రజలు






**విజయవాడ, ఆకాంక్ష :** గత ప్రభుత్వ హయంలో రాష్ట్ర ప్రజలు సంక్షేమానికి, అభివృద్ధికి దూరంగా వున్నారు. అందుకే ఎన్డీయే కూటమి అధికారంలో రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్ లో వున్న సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో అధికారంలో రాగానే చెప్పిన విధంగా పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచి...ప్రతి నెల ఒకటో తారీఖు నాలుగు వేల రూపాయలు ఎన్డీయే కూటమి అందించటంతో పాటు సూపర్ సిక్స్ పథకాలు జెట్ స్పీడ్ లో అమలు చేస్తోందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 50వ, 55వ డివిజన్ లో ఎంపీ కేశినేని శివనాథ్ సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా,ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, మాజీ ఎమ్మెల్సీ మంతెన వెంకట సత్యనారాయణ రాజు లతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏడాదిగా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. వారి అందుతున్న సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబం ఎంపీ కేశినేని శివనాథ్ కి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వారి ఆనందం వ్యక్తం చేశారు. తల్లికి వందనం ఒకటి రెండు కుటంబాలు పడలేదనే విషయం ఎంపీ కేశినేని శివనాథ్ దృష్టికి రాగా, వారికి వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. అదే విధంగా పలు ప్రజల సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా ఎంపీ కేశినేని శివనాథ్ సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ సమస్యలను సత్వరమే పరిష్కారము చేస్తామని తెలిపారు. అదే విధంగా ఎంపీ కేశినేని శివనాథ్ 50వ డివిజన్ లో శానిటేషన్ కార్యాలయాన్ని సందర్శించి వర్షా కాలం రానున్న నేపథ్యంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్ లో వున్నసంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకుండా రాష్ట్రాన్నిముందుకు తీసుకువెళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషిని, అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో వివరించటం జరిగిందన్నారు. ప్రతి పక్షంలో వున్నప్పుడు ప్రజా సమస్యలపై పోరాడామని...అధికారం లో వచ్చిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజల్లోనే వుంటున్నామన్నారు. ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందే విషయంలో ఎలాంటి లోపం లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో సీఎం చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం పనితీరు, అందిస్తున్న సంక్షేమ పథకాలపై వారి అభిప్రాయాల తెలుసుకోవటంతో పాటు ప్రజల సమస్యలు, ఇబ్బందులు తెలుసుకుంటూ....ఆ సమస్యలను అధికారుల సహకారంతో అక్కడిక్కడే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం పేదలకు రూ.5లకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు మూసివేస్తే...సీఎం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రాష్ట్రంలో 204 అన్న క్యాంటీన్లు పునరుద్ధరించినట్లు తెలిపారు. త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో కూడా అన్న క్యాంటీన్లు ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నాడన్నారు. అలాగే మహిళలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తుండటంతో మహిళలకు ఆర్థికంగా ఉపయోగకరంగా వుందన్నారు. తల్లివందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది చదువుకుంటే అంతమందికి పదిహేను వేల రూపాయలు ఇవ్వటం జరిగిందన్నారు. పాఠశాలలు తెరిచే సమయానికి తల్లివందనం కింద ఇంట్లో ఎంత మంది విద్యార్థులు వుంటే అంత మందికి పదిహేను వేల రూపాయల చొప్పున ఇవ్వటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందంగా వున్నారని తెలిపారు. అదే విధంగా ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నారని, ఇందువల్ల ఆటో డ్రైవర్ల ఎలాంటి ఇబ్బంది కలగకుండా వుండేందుకు ఆగస్టు 14వ తేదీ పదిహేను వేల రూపాయాలు ఆటో డ్రైవర్లకు అందించనున్నట్లు తెలిపారు. అలాగే నిరుద్యోగ భృతి కూడా నిరుద్యోగులకు అందించేందుకు డేటా సేకరణ పూర్తి అయిందని, మరో మూడు నెలల్లో నిరుద్యోగ భృతి అందించటానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. పీ 4 లింక్ ద్వారా ప్రతి నెల మహిళలకు ప్రతినెల రూ.1500 భృతి ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రైతు సంక్షేమం కోసం ఈ నెలాఖరులో అన్నదాత సుఖీభవ పథకం రైతులకు రూ.20 వేలు అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఏడాదిలో చెప్పినవే కాకుండా ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. .కొండ ప్రాంతాల్లో నివసించే వారి స్థలాలు రెగ్యూలరైజ్ చేయటం కోసం జి.వో నెంబర్ 30 తీసుకురావటం జరిగిందన్నారు. అలాగే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయటం జరిగిందన్నారు. వైసిపి నాయకులు చెప్పే దానికి చేసే దానికి పొంతన వుండదన్నారు. వైసిపి హయంలో ప్రజలను పీడించి, రాష్ట్రాన్నిదోచుకు తినటమే జరిగిందన్నారు. గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్ కోసం పర్యటనలు చేసే ఆరాచక శక్తులు ప్రజల చెంతకి వస్తే తగిన బుద్ది చెప్పటానికి సిద్దంగా వున్నారని హెచ్చరించారు. తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతిపక్షంలో వున్నా, అధికారంలో వున్నా నిత్యం ప్రజలతో వుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తారని, వైసిపి నాయకులాగా ఇంట్లో కూర్చొని బూటకపు మాటలు చెప్పమన్నారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ అధ్యక్షుడు ఎమ్.డి. జాహీద్, 50వ డివిజన్ అధ్యక్షురాలు కొప్పుల గంగ అరుణ శ్రీ, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం ఎస్ బేగ్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పతావుల్లా, రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆశా, పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు చిట్టాబత్తుని శ్రీనివాసరావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరీముల్లా, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి యాదవ్, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు సుఖాసి సరిత, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు నమ్మి భాను ప్రకాష్ యాదవ్, సీనియర్ నాయకులు మరుపిళ్ల తిరుమలేశు, క్లస్టర్ ఇన్చార్జ్ ధనేకుల సుబ్బారావు, టిడిపి దళిత సీనియర్ నాయకులు కామా దేవరాజులతో పాటు క్లస్టర్, బూత్ ఇన్చార్జ్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దార్శనిక ప్రణాళికలపై స్పష్టమైన అవగాహన ఉండాలి:జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



- నియోజకవర్గ బలాలు, బలహీనతల విశ్లేషణ కీలకం
- వృద్ధికి అవకాశమున్న అంశాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలి
- స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు నిబద్ధతతో అడుగులేయాలి

**విజయవాడ, ఆకాంక్ష :** నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికలోని ప్రతి అంశంపైనా స్పష్టమైన అవగాహన ఉండాలని, ఆయా నియోజకవర్గాల బలాలు, బలహీనతల విశ్లేషణ ద్వారా, వృద్ధికి అవకాశమున్న అంశాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, వారి బృంద సభ్యులకు సూచించారు.జిల్లా, నియోజకవర్గ దార్శనిక కార్యాచరణ ప్రణాళికలపై కలెక్టర్ లక్ష్మీశ జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎంతో కలిసి బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రత్యేక అధికారులు, ప్రణాళికల రూపకల్పన బృందాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికలు దోహదం చేస్తాయని, ఆయా నియోజకవర్గాల గ్రాస్ కన్‌స్టిట్యుయెన్సీ డొమెస్టిక్ ప్రొడక్ట్ (జీసీడీపీ)తో పాటు నియోజకవర్గ స్థూల విలువ జోడింపు, తలసరి ఆదాయాలను పెంచేందుకు వీటిని సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచడంతో పాటు ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం దార్శనిక ప్రణాళికల లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతమున్న రూ. 3.52 లక్షల జిల్లా తలసరి ఆదాయాన్ని 2047 నాటికి రూ. 55 లక్షలకు చేర్చాలనేది లక్ష్యమని.. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే స్పష్టమైన ప్రణాళికలతో పాటు వాటి అమలుకు ప్రతిఒక్కరూ సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. ఉదాహరణకు పశు పోషణ రంగంలో అధిక వృద్ధికి అవకాశముందని.. ఈ నేపథ్యంలో ఓ నియోజకవర్గంలో ప్రస్తుత పాల ఉత్పత్తి, పాల ఉత్పత్తిని పెంచడానికి ఉన్న అడ్డంకులు, వాటిని అధిగమించేందుకు అందుబాటులో ఉన్న పథకాలు, వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా జరిగే అదనపు సంపద సృష్టి.. ఇలా ప్రతి అంశంపైనా స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో సేవా రంగంపై ప్రత్యేక దృష్టిపెట్టాల్సిన అవసరముందని.. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో పశు పోషణ, ఉద్యాన, ఆక్వా కల్చర్, పరిశ్రమలు తదితరాలపై దృష్టిపెట్టాల్సిన అవసరముందని సూచించారు. బంగారు కుటుంబానికి పీ4తో ఉన్నత భవిష్యత్తును నిర్మిద్దాం:లి రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన లక్ష్యంగా ఎక్కడాలేని విధంగా వినూత్నంగా పీ4 విధానాన్ని అమలుచేస్తోందని.. ఈ విధానాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు కృషిచేయాలని సూచించారు. దశల వారీగా అభివృద్ధి ప్రణాళికలను అమలుచేయడం ద్వారా బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటపడేలా చేయొచ్చని, ఇందుకు మార్గదర్శులను ప్రోత్సహించాలని సూచించారు. కేవలం డబ్బే కాకుండా ఓ మంచి సూచన, చేయిపట్టి నడిపించే సేవా తత్పరత, సమాజం మనకెంతో ఇచ్చింది.. మనమూ సమాజానికి తిరిగి ఎంతో కొంత చేయాలనే మంచి ఆలోచనలు.. బంగారు కుటుంబాల అభివృద్ధికి ఉపయోగపడతాయని వివరించారు. తాజాగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు రోటరీ క్లబ్ సభ్యులు ముందుకొచ్చారని.. ఇదే స్ఫూర్తితో మిగిలిన వారు ఓ మంచి చొరవలో భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీవో వై.శ్రీలత, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపైన వర్షపు నీటి నిల్వలు ఉండరాదు

- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం
- వర్షాకాలం దృశ్య అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు తీసుకోవాలి



**విజయవాడ, ఆకాంక్ష :** వర్షాకాలం దృశ్య అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వర్షపు నీటి నిలువలు రోడ్డుపైన ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ప్రకాశం బ్యారేజ్ నుండి రామవరప్పాడు రింగ్ వరకు, ఏలూరు రోడ్డు లలో పారిశుధ్య నిర్వహణ మరియు కృష్ణలంక, రాణి గారి తోట, ఈఎస్ఐ హాస్పిటల్ రోడ్డు, డెంటల్ కాలేజ్ రోడ్డు పరిసర ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వర్షాకాలం దృశ డిసిల్టింగ్ పనుల్లో ఎటువంటి జాప్యం ఉండరాదని అన్నారు. డెంటల్ కాలేజ్ వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను, సిల్ట్ ను చూసి త్వరతగతిన పూర్తిచేసి మురుకు నీరు పారుదలకు ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని అన్నారు పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి అలసత్వం ఉండరాదని నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. తదుపరి కృష్ణలంక, రాణి గారి తోటలో ఉన్న అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. ఆహారంలో నాణ్యత, సమయపాలన, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా నోడల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె షమీ, ఇన్చార్జ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, బయాలజిస్ట్ కామేశ్వరరావు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారుల నిర్వహణపై ప్రత్యేక దృష్టిపెట్టండి



**విజయవాడ, ఆకాంక్ష :** విజయవాడ నగరంలోని రహదారులతో పాటు గన్నవరం విమానాశ్రయం వరకు ఉన్న రహదారిపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని, వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాఫీ ప్రయాణానికి వీలుకల్పించేలా జాతీయరహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) అధికారులతో మునిసిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. కృష్ణా కలెక్టర్ డీకే బాలాజీ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎంతో కలిసి గన్నవరం విమానాశ్రయం వరకు రహదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రహదారులు ఎక్కడైనా దెబ్బతిన్నాయా? విద్యుత్ స్తంభాలు, విద్యుత్ దీపాల నిర్వహణ ఎలా ఉంది? డ్రెయిన్లు, వంతెనలు, పారిశుద్ధ్యం, రహదారుల వెంబడి పచ్చదనం తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో డ్రెయిన్లలోని మురుగునీరు రహదారులపై పొంగిపొర్లకుండా ప్రణాళికాయుత చర్యలు తీసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కారానికి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడా గుంతలు అనేవి కనిపించకూడదని.. రాత్రిపూట పూర్తిస్థాయిలో విద్యుత్ దీపాలు వెలిగేలా చూడాలని సూచించారు. నవ్య రాజధాని అమరావతికి ముఖద్వారమైన విజయవాడ రహదారులు అత్యంత కీలకమైనవని.. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సమన్వయ శాఖలు పనిచేయాలని ఆదేశించారు. ఎక్కడా ట్రాఫిక్ సమస్య అనేది లేకుండా చూడాలని.. ప్రమాదాల రహిత రహదారులు లక్ష్యంగా కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఎన్‌హెచ్ పీడీ ఎం.విద్యాసాగర్, డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు ఉన్నారు.

# అహంకారంతో మాట్లాడితే ఈ రాష్ట్ర ప్రజలు అధఃపాతాళానికి తొక్కేస్తారు బిడ్డా

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్‌రావు నిప్పులు




తెలంగాణ బ్యూరో(ఆకాంక్ష న్యూస్) : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అహంకారంతో మాట్లాడితే ఈ రాష్ట్ర ప్రజలు అధఃపాతాళానికి తొక్కేస్తారు బిడ్డా అని సీఎంను హరీశ్‌రావు హెచ్చరించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు ఇవాళ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. సీఎం పదవిని అందరం గౌరవిస్తాం. రాజ్యాంగబద్దమైన పదవిలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతతో మాట్లాడుతాడు, నిజాలు మాట్లాడుతాడు అని విశ్వసిస్తాం. దురదృష్టం ఏంటంటే మన సీఎం రాజ్యాంగబద్ధమైన పదవిలో అంటూ అన్ని అబద్దాలు మాట్లాడుతున్నాడు. కుక్క తోక వంకర అన్నట్టు ప్రతిపక్షంలో ఉప్పుడు, అధికారంలో ఉన్నప్పుడు అబద్దాలు మాట్లాడుతున్నాడు. తప్పులు, అబద్దాలు మాట్లాడినప్పుడు పాఠకులకు ప్రజలకు వాస్తవాలు చేరవేసే బాధ్యత మీడియాపై ఉంది. నిజాలను ప్రసారం చేసే గొప్పతనం మీడియాకు ఉంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. నిన్న రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడారు. వ్యక్తులు ముఖ్యం కాదు.. రాష్ట్ర ప్రజలు, రాష్ట్ర హక్కులు ముఖ్యం. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ. తెలంగాణను తెచ్చిన పార్టీ బీఆర్ఎస్. ఈ రాష్ట్రాన్ని పదేండ్లు పాలించి దేశానికి దిక్సూచిగా నిలిపిన పార్టీ బీఆర్ఎస్. ప్రజలే కేంద్రంగా, రాష్ట్ర హక్కులే కేంద్రంగా బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుంది. రాజకీయాలు కేంద్రంగా, బురదజల్లే విధంగా అబద్దాలు మాట్లాడుతున్నారు సీఎం రేవంత్ రెడ్డి. కాబట్టి నిజాలు ప్రజలకు అందించాలని మీడియాను కోరుతున్నాను అని హరీశ్‌రావు తెలిపారు. నిన్న కాంగ్రెస్ పార్టీ ప్రగతి భవన్‌లో ప్రజెంటేషన్ అధికారిక హోదాలో ఇచ్చింది. కేవలం కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పిలిచారు. సచివాలయం నుంచి, ఇరిగేషన్ శాఖ నుంచి వచ్చిన అధికారులు అక్కడి ప్రజెంటేషన్‌లో ఉన్నారు. మిగతా పార్టీలను పిలవాలి కదా..? నిన్న పీపీటీ హైదరాబాద్‌లో ఇచ్చినట్లు లేదు.. అమరావతిలో ఇచ్చినట్లు ఉంది. అది చూసిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం తయారు చేసిందా..? చంద్రబాబు పంపిందా..? అనే అనుమానం కలుగుతుంది. బనకచర్లను ఆపాలనే చిత్తశుద్ధి ఉంటే ఏపీ ప్రభుత్వం, చంద్రబాబు కేంద్రానికి రాసిన లేఖలు, జలవనరులకు రాసిన లేఖలు, బనకచర్లను ముందుకు తీసుకుపోతున్న విధానం చూపించాలి. దాని గురించి ఎక్కడ పీపీటీలో చూపించలేదు. దానికి స్థానం దొరకలేదు. కాళేశ్వరం, పాలమూరు, డిండి, తుమ్మిళ్ల లిఫ్ట్‌ను బాబు అడ్డుకున్నారు. వాటిని ఎందుకు పీపీటీలో చూపించలేదు అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. బనచర్ల కట్టే బాబేమో బంగారు లాగా కనబడుతుంది రేవంత్ రెడ్డికి. బనకచర్లను ఆపాలని పోరాటం చేస్తున్న బీఆర్ఎస్ సచ్చిన పాములాగా కనబడుతుంది. సచ్చిన పాము అయితే కలలో కూడా బీఆర్ఎస్‌ను ఎందుకు కలవరిస్తున్నావు. కేసీఆర్ పేరెత్తకుండా ఒక్క సమావేశంలో కూడా రేవంత్ రెడ్డి మాట్లాడడు. నిద్రలో కూడా నీకు గులాంబీ జెండాను కనబడుతుంది. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో పదకొండున్నర ఏండ్ల నుంచి అధికారానికి దూరంగా ఉంది. అనేక రాష్ట్రాల్లో అధికారం కోల్పోయింది. అనేక శాసనసభల్లో ఒక్క ఎమ్మెల్యే సీటు గెలవలేదు. కొన్ని రాష్ట్రాల్లో ఒక్క ఎంపీ సీటు కూడా గెలవలేదు. అంతమాత్రాన కాంగ్రెస్ పార్టీ సచ్చిన పాము అవుతందా..? నీ అధ్యక్షతన జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ డిపాజిట్ గల్లంతు అయ్యింది. సచ్చినపాము లాంటి చవకబారు ముచ్చట్లు మాకు కాదు రాహుల్ గాంధీకి చెప్పుకో. నీవు సీఎం అయ్యాక నీ సొంత జిల్లా మహబూబ్‌నగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ గెలిచాం. అహంకారంతో మాట్లాడితే అధఃపాతాళానికి ప్రజలు తొక్కేస్తారు బిడ్డా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు హెచ్చరించారు.

# ధర్నా చేసే ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న పోలీసులు, కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు

- భారతీయులపై ట్రంప్ దుర్మార్గంగా వ్యవహరిస్తుంటే పాలకులకు పట్టదా...?
- ట్రంప్ కు మోడీ ఏజెంట్, మోడీకి రేవంత్ ఏజెంట్ లా వ్యవహరిస్తున్న తీరు అప్రజాస్వామికం...

గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : భారత దేశ ప్రయోజనాలను, ప్రతిష్టను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమించాలని, భారతీయులపై అమెరికా దుర్మార్గపు చర్యలను ఆపాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ సమితి ఆధ్వర్యంలో ఛలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపుణిస్తే రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు యువజన సంఘ నేతలను అక్రమంగా ఇళ్ళల్లోకి చొరబడి అరెస్ట్ చేయడాన్ని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అదే విధంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య మాట్లాడుతూ..రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలి లో గల అమెరికా రాయబార కార్యాలయం దగ్గర శాంతియుతంగా ధర్నా చేసే ప్రయత్నం చేస్తున్న ఏవై నాయకత్వాన్ని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యం హితంగా నిరసన తెలిపే హక్కులను సైతం ప్రభుత్వాలు కాల రాయడం సిగ్గుచేటని వారన్నారు. భారతీయ విద్యార్థులకు సంకెళ్లు వేసి యుద్ధ విమానాల్లో దొంగలాగా ట్రంప్ ఈ దేశానికి ఆగ మేఘాల మీద పంపించినప్పటికీ నరేంద్ర మోడీ




స్పందించకపోవడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ప్రపంచానికి పెద్దన్న పాత్ర పోషిస్తున్న అంటూ దేశాలు తిరిగే నరేంద్ర మోడీ దేశ పౌరులకు ఆపద వస్తే అమెరికాతో కొట్లాడకపోగా కనీసం ప్రశ్నించే పరిస్థితుల్లో కూడా లేదని ట్రంప్ కు మోడీ ఒక తొత్తుల వ్యవహరిస్తున్నాడని విరుచుకుపడ్డారు భారత దేశంలో విద్యా వ్యవస్థలు సరియైన మౌలిక వసతులు కల్పించకపోవడం మూలంగానే విద్యార్థులు ఇతర దేశాలకు వెళ్లడం జరుగుతుంది అని విమర్శించారు. ట్రంపు మోడీ విధానాలు ఇలాగే కొనసాగితే ఈ విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో జాతీయస్థాయిలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి మానస కుమార్ , కల్లపల్లి నవీన్లు ఉన్నారు

# విద్యా వ్యాపారం చేస్తున్న సంస్థలపై దాడులు తప్పవు - ఏఐఎస్ఎఫ్ హెచ్చరిక





గోదావరిఖని(ఆకాంక్ష న్యూస్) : ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు నియమ నిబంధనలు పాటించకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని, వాటిపై అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) కఠిన చర్యలు తీసుకోనుందని జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం హెచ్చరించారు. విద్యను వ్యాపారంగా మార్చి నిబంధనలు ఉల్లంఘిస్తున్న సంస్థలను ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన, రాష్ట్రవ్యాప్తంగా అనేక పాఠశాలలు "అడ్మిషన్" పేరిట 2000 నుంచి 5000 రూపాయల వరకు అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని తెలిపారు. తెలంగాణ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ (అడ్మిషన్ మరియు క్యాపిటల్ ఫీజు నిషేధం) చట్టం 1983, నం.5 ప్రకారం, ప్రైవేట్ పాఠశాలలు అడ్మిషన్ ఫీజు వసూలు చేయరాదని పేర్కొన్నారు. అలాగే, పాఠశాలల్లో "నో ప్రాఫిట్ – నో లాస్" పద్ధతిలో పాఠ్యపుస్తకాలను విక్రయించాలని ఉన్నా, విద్యాసంస్థలు వేల రూపాయల లాభాలతో పుస్తకాలను అమ్ముతున్నాయన్నారు. రూ.1100 విలువైన పుస్తకాల సెట్స్‌ను రూ.7500లకు విక్రయిస్తున్న దారుణ స్థితి నెలకొన్నదని విమర్శించారు. విద్యార్థులపై అనవసరమైన %××ు%, కోడింగ్ వంటి ముద్రిత పుస్తకాల ద్వారా మానసిక, భౌతిక ఒత్తిడిని పెంచుతున్నారని, బ్యాగ్ బరువులు 15 నుంచి 30 కిలోల వరకు ఉంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య శాఖ, జిల్లా విద్యాధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం, లంచాలకు లోనవ్వడం వల్లే ఈ దుస్థితి కొనసాగుతోందని ఆరోపించారు. స్పందించని విద్యాధికారులపై సస్పెన్షన్ వహించాలని డిమాండ్ చేశారు. జీవో నం.1 ప్రకారం పాఠశాల నిర్వహణ, జీవో నం.91 ప్రకారం పాఠశాల పేర్లతోపాటు 'ఇంటర్నేషనల్', 'టెక్నో', 'ఒలింపియాడ్' వంటి తోక పేర్లను వాడకూడదని స్పష్టం చేసినా వాటిని పట్టించుకోకుండా నడిపిస్తున్నారని విమర్శించారు. పునరావృతంగా నిబంధనలు ఉల్లంఘిస్తే విద్యాసంస్థలపై ఏఐఎస్ఎఫ్ దాడులు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మొలుగూరి నితిలేష్, కోశాధికారి ఎల్కపల్లి సురేష్, రామగుండం మండల అధ్యక్షుడు మాతంగి సాగర్, ధనాల దినేష్, తడిగొప్పుల సాయి అనుప్, గంద్రెటి శివ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# అంతరాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసిన పెద్దపల్లి పోలీసులు

ఎద్దపల్లి(ఆకాంక్ష న్యూస్): పెద్దపల్లి పోలీసుల ప్రత్యేక బృందం అంతరాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసి భారీ చోరీ కేసును ఛేదించారు. మే 26న భూంనగర్‌లోని శ్రీ వెంకటేశ్వర రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లోని రెండు ఫ్లాట్లలో తాళం పగలగొట్టి దొంగలు బంగారం, వెండి ఆభరణాలు, నగదు దొంగిలించిన ఘటనపై కేసు నమోదై విచారణ ప్రారంభమైన విషయం తెలిసిందే. పోలీసులు దర్యాప్తు చేపట్టి హైదరాబాద్‌కు చెందిన సద్దాం అలీ ఏ ఇమ్రాన్ (30), అతని అన్న అన్వర్ అలీ (36), మంచిర్యాలకు చెందిన మొహమ్మద్ సలాం (54)లను అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు సద్దాం అలీ గతంలో కూడా అనేక దొంగతనాల కేసుల్లో నేరచరిత్ర కలిగి ఉండగా, 2024 నవంబరులో జైలు నుండి విడుదలైన తర్వాత మళ్లీ చోరీలకు పాల్పడ్డాడు. దొంగిలించిన సొత్తును హైదరాబాద్‌లోని తన ఇంటికి తీసుకెళ్లిన సద్దాం, కుటుంబ సభ్యులతో కలిసి విక్రయించే ప్రయత్నం చేశాడు. పోలీసులు ముఠా కదలికలను గమనించి మంచిర్యాలలో అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి 67 గ్రాముల బంగారు ఆభరణాలు, 1269 గ్రాముల వెండి వస్తువులు, నగదు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న నిందితురాలు సలీమా కోసం గాలింపు కొనసాగుతోంది. ఈ ఆపరేషన్‌ను %ూజూ% పెద్దపల్లి నేతృత్వంలో %జ×% ప్రవీణ్ కుమార్, %ూ×ం% లక్ష్మణ్ రావు, మల్లేశ్, రమేష్, నరేష్ కుమార్, సనత్ రెడ్డి, %ూూ×% తిరుపతి, కానిస్టేబుళ్లు ప్రభాకర్, రాజు, శరత్, వెంకటేష్, శ్రీను, అనిల్, సతీష్‌లు విజయవంతంగా చేపట్టారు. వీరిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, %ఐజూ% కరుణాకర్ అభినందించారు.

# హాల్‌టికెట్లు.. మూల్యాంకనం.. అన్నీ మోసాలే




తెలంగాణ బ్యూరో (ఆకాంక్ష న్యూస్) : గ్రూప్–1 మెయిన్ పరీక్షల నిర్వహణలో మొదటి నుంచి అక్రమాలు చోటు చేసుకున్నాయని, ఇందుకు టీజీపీఎస్సీ అవకాశం కల్పించిందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు ఆరోపించారు. అయినవాళ్లకు, కొందరికి లబ్ధి చేకూరేలా టీజీపీఎస్సీ వ్యవహరించిందని చెప్పారు. హాల్ టికెట్ల దశ నుంచి పరీక్షా కేంద్రాల ఖరారు, అభ్యర్థుల హాజరు సంఖ్యలో వ్యత్యాసం, మూడుసార్లు మూల్యాంకనం, మూల్యాంకనానికి ఎంపిక చేసిన ప్రొఫెసర్లు.. అన్నీ కూడా ఒక పథకం ప్రకారం జరిగిన అక్రమాలకు అద్దం లాంటి సాక్ష్యాలని అన్నారు. గ్రూప్–1 పరీక్షలో అవకతకవలపై దాఖలైన వ్యాజ్యాలపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు మంగళవారం విచారణ కొనసాగించారు. సీనియర్ న్యాయవాది సురేందర్‌రావు వాదనలు వినిపిస్తూ.. జనవరి 11 నుంచి 25 వరకు మూల్యాంకనం కోసం ప్రొఫెసర్లను కేటాయించాలని కోరుతూ కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్‌కు టీజీపీఎస్సీ లేఖ రాసిందని తెలిపారు. అయితే ఆ లేఖ రాయకముందే సదరు ప్రొఫెసర్లకు వ్యక్తిగతంగా సమాచారం వెళ్లిపోయిందని చెప్పారు. తెలుగులో పరీక్ష రాసిన పేపర్లను ఇంగ్లిషు ప్రొఫెసర్లు ఎలా మూల్యాంకనం చేశారో ఆ దేవుడికే తెలియాలని అన్నారు. మరో సీనియర్ న్యాయవాది రచనారెడ్డి వాదిస్తూ, ప్రిలిమ్స్‌కు, మెయిన్‌కు వేర్వేరు హాల్ టికెట్లను జారీ చేయడం టీజీపీఎస్సీ చరిత్రలో మాయనిమచ్చగా అభివర్ణించారు. అవినీతికి ఇదే తొలి బీజమని చెప్పారు. మూల్యాంకనం తొలిసారి చేసిన వాళ్లకి, రెండో వ్యక్తి బండిల్ నంబర్‌తో ఇస్తారని, మూడో వ్యక్తికి ఇవ్వరని చెప్పారు. పకన కాలమ్‌లో మారులు వేస్తారని, ఇందుకు ప్రాతిపదిక మాత్రం ఉండదని అన్నారు. మూల్యాంకనం చేశారా లేదా అన్న విషయాన్ని గుర్తించడానికి వీల్లేదని తెలిపారు. అయితే, బండిల్ నంబర్లు, సీరియల్ నంబర్లు ఎవరివో వాళ్లకు తెలుసునని అన్నారు.

# రష్యాతో సంబంధాలు కొనసాగిస్తే భారీ సుంకాలు విధిస్తాం



న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) : ఉక్రెయిన్‌తో సుదీర్ఘ యుద్ధం కొనసాగిస్తున్న రష్యాతో సంబంధాలు కొనసాగిస్తే భారీ సుంకాలు విధిస్తామని అగ్రరాజ్యం అమెరికా హెచ్చరించింది. ఇప్పటికే మాస్కోతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తున్న భారత్, చైనాపై 500 శాతం సుంకాలు విధిస్తామంటూ రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహం హెచ్చరించారు. ఇందుకోసం ఓ బిల్లును కూడా తీసుకురానున్న తెలిపారు. ఏబీసీ న్యూస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో లిండ్సే గ్రాహం మాట్లాడుతూ.. 'రష్యా ఉత్పత్తులను కొనుగోలు చేస్తూ.. ఉక్రెయిన్‌కు సాయం చేయని దేశాల ఉత్పత్తులపై 500 శాతం సుంకం ఉంటుంది. భారత్ చైనా దేశాలు మాస్కో నుంచి 70 శాతం చమురు కొనుగోలు చేస్తున్నాయి' అని అన్నారు. రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగించే దేశాలపై అధిక సుంకాలు విధించేలా ట్రంప్ మద్దతుతో యూఎస్ సెనేట్‌లో బిల్లును తీసుకొస్తామని ఆయన తెలిపారు. ఈ బిల్లు వచ్చే నెలలోనే ప్రవేశ పెట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు. కాగా, రష్యా నుంచి భారత్ పెద్ద మొత్తంలో ముడి చమురు కొనుగోలు చేస్తున్న విషయం తెలిసిందే. చైనా సైతం మాస్కో నుంచి చమురును దిగుమతి చేసుకుంటోంది. దీంతో యూఎస్ తెచ్చే ఈ బిల్లు భారత్, చైనా దేశాలపై తీవ్ర ప్రభావం చూపనుంది

# భారీ వర్షాలకు హిమాచల్ అతలాకుతలం.. 51 మంది మృతి



సిమ్లా(ఆకాంక్ష న్యూస్) : హిమాచల్‌ప్రదేశ్ లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవించాయి. ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయి. రాష్ట్రంలోని ప్రధాన నదులకు వరద ప్రవాహం పెరిగింది. పలు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. అనేక రోడ్లు ధ్వంసమయ్యాయి. ఈ వర్షాకాల సీజన్‌లో ఇప్పటి వరకూ 51 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలోని స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ జూన్ 20 నుంచి జులై 2 వ తేదీ వరకూ రాష్ట్రంలో వర్షాల కారణంగా జరిగిన నష్టంపై ఓ నివేదిక విడుదల చేసింది. ఆ నివేదికలో రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలను వెల్లడించింది. 'ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, పిడుగులు పడటం వంటి వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో 51 మంది మరణించారు. దాదాపు 22 మంది గల్లంతయ్యారు. మండి జిల్లాలో అత్యధికంగా 10 మంది మరణించారు. వర్షాలకు సంబంధించిన ఘటనల్లో 103 మంది గాయపడ్డారు' అని సదరు నివేదికలో వెల్లడించింది.


# ఉత్తమ ఉపాధ్యాయుడు భవాని ప్రసాద్ కు నేషనల్ హ్యూమన్ వరల్డ్ రికార్డ్ అవార్డు




పాలకొల్లు, జూలై 2 ఆకాంక్ష ఉత్తమ, ఆదర్శ ఉపాధ్యాయులు జి.వి ఎస్.వి ఆర్.ఎం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్ ను నేషనల్ హ్యూమన్ వరల్డ్ రికార్డ్ అవార్డు వరించింది. ఈ మేరకు దీనికి సంబంధించిన సర్టిఫికెట్ ను బుధవారం భవానీ ప్రసాద్ స్వయంగా అందుకున్నారు. విద్యా రంగంలో భవానీ ప్రసాద్ రాయపూడి చేస్తున్న సేవలకు ఈ అవార్డు లభించిందని నిర్వాహకులు తెలిపారు. రాయపూడి భవాని ప్రసాద్ మాట్లాడుతూ సేవ చేయడంలో కలిగే ఆనందం వెలకట్టలేనిదని పురస్కారంతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. భవిష్యత్తులో విద్యారంగంలో మరిన్ని సేవా కార్యక్రమాలు వితరణ కార్యక్రమాలుకు శ్రీకారం చుడతామని తెలిపారు. పాఠశాల హెచ్ఎం అయి ఉండి, మంచి మనసుతో పాఠశాల విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం, పాఠశాల పరిశుభ్రత, నాణ్యమైన విద్యను అందించడం, ప్రోత్సాహకాలు ఇవ్వడం, దాతల సహకారంతో విద్యార్థులకు అవసరమైన విద్యా సౌకర్యాలను కల్పించడం లాంటి అంశాలను పరిగణలోకి తీసుకుని హెచ్ఎం రాయపూడి భవాని ప్రసాద్ కు ఈ అవార్డును అందించారు. రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ తదితరులు భవాని ప్రసాద్ కు అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు


# డా.బీవీ పట్టాభిరామ్ ఆకస్మిక మృతిపట్ల మేజిక్ రాజా దిగ్భ్రాంతి

## ఆయన మృతి ఇంద్రజాల, వ్యక్తిత్వ వికాస రంగాలకు తీరనిలోటన్న రాజా



**గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :** ప్రముఖ ఇంద్రజాలికులు, ప్రఖ్యాత వ్యక్తిత్వ వికాస నిపుణులు, హిప్నాటిస్ట్ డా.బీవీ పట్టాభిరామ్ ఆకస్మిక మృతిపట్ల స్థానిక ఇంద్రజాలికులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు మేజిక్ రాజా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి ఇంద్రజాల, వ్యక్తిత్వ వికాస రంగాలకు తీరని లోటన్నారు. ఆయనతో తనను పేరు పెట్టి పలకరించే వ్యక్తిగత సాన్నిహిత్యం ఉందన్నారు. 1980వ దశకంలో తాను మేజిక్ నేర్చుకొనే కొత్తలో ఒక దినపత్రికలో ప్రతి ఆదివారం 'మాయా వినోదం' శీర్షికన వచ్చే మేజిక్ సీక్రెట్స్ ను ప్రాక్టీస్ చేసి ప్రదర్శించే వాడినన్నారు. ఇప్పటికీ ఆ పుస్తకాలు తన వద్ద ఉన్నాయన్నారు. తనకు మేజిక్ లో కలిగే సందేహాలకు ప్రత్యుత్తరం ద్వారా సమాధానమిచ్చేవారన్నారు. ఫోన్లు లేని కాలంలో తాము తరచుగా ఉత్తరాలు రాసుకొనే వారమని, ఆయన నుండి ప్రతియేటా నూతన సంవత్సర శుభాకాంక్షల గ్రీటింగ్ కార్డులు అందుకోవడం ఒక మధురస్మృతియని, ఆ ఉత్తరాలు, గ్రీటింగ్ కార్డులు ఇప్పటికీ అపురూపంగా దాచుకున్నానన్నారు. తాను మేజిక్ నేర్చుకోవడానికి, మెజీషియన్ గా ఎదగడానికి ఆయన ప్రత్యక్ష, పరోక్ష ప్రోత్సాహమూ కారణమన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంతోను ఆయనకు అనుబంధముందని గత ఎఫ్.సీ.ఐ ఆనంద్ కేంద్రాలో నిర్వహించిన పలు ఉగాది ఉత్సవాలలో ఆయన ప్రదర్శనలను తిలకించి ప్రత్యక్షంగా కలుసుకోవడం జరిగిందన్నారు. దివ్యాంగులకు ఆర్థిక సహాయం కోసం స్థానిక కవిత థియేటర్ లో నిర్వహించిన కార్యక్రమానికి కూడా హాజరయ్యానన్నారు. ఆయన పుస్తకాలు ఎన్నో చదివి, తన పర్సనల్ లైబ్రరీలో భద్రపరుచుకున్నానని, గోదావరిఖనిలో ఒక ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు, తల్లిదండ్రులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి హాజరైన ఆయనను కలుసుకొన్నప్పుడు తన కొత్త పుస్తకం 'ఒక్కడు' ఆటోగ్రాఫ్ తో బహూకరించి.. చదివి, తన అభిప్రాయం రాయమన్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. కరీంనగర్, గోదావరిఖనికి వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమాలకు ఎప్పుడు వచ్చినా.. తనను కలుసుకోమని వ్యక్తిగతంగా ఫోన్ చేసే వారన్నారు. గత ఫిబ్రవరిలో హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన ఒక కార్యక్రమంలో గజమాలతో సత్కారాన్ని, పిసి సర్కార్ సీనియర్ స్మారక పురస్కారాన్ని, ఆయన చేతుల మీదుగా అందుకోవడం తన జీవితంలో మరపురాని ఘట్టమన్నారు. మేజిక్ లోను, పర్సనాలిటీ డెవలప్మెంట్, మోటివేషనల్ స్పీకర్ గానూ తాను పట్టాభిరామ్ కు ఏకలవ్య శిష్యుడినన్నారు. ఎందరికో స్పూర్తి ప్రదాత, తనకు గురుతుల్యులు డా.బీవీ పట్టాభిరామ్ మృతి ఇంద్రజాల, వ్యక్తిత్వ వికాస రంగాలకు తీరనిలోటని, ఆయన మృతికి తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.



ఒక్కడు
ఆ 'ఒక్కడు' మీరే ఎందుకు కాకూడదు?
డా॥ బి.వి.పట్టాభిరామ్ Ph.D



# మృతుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున పరిహారం ప్రకటించిన సిగాచీ పరిశ్రమ



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** పాశమైలారం ప్రమాద ఘటనపై సిగాచీ పరిశ్రమ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు ప్రమాదంపై స్టాక్ మార్కెట్లకు కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ లేఖ రాశారు. ఈ ప్రమాదంలో 40 మంది మరణించినట్లు లేఖలో పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున పరిహారం ఇస్తామని స్పష్టం చేశారు. ప్రమాదంలో 33 మంది గాయపడ్డారని పేర్కొంది. గాయపడిన వారికి పూర్తి వైద్యసాయం అందిస్తామని తెలిపింది. గాయపడిన కార్మికులను అన్ని విధాలుగా అండగా ఉంటాం. కార్మికులకు అన్ని రకాల బీమా క్లెయిమ్‌లు చెల్లిస్తాం. క్షతగాత్రుల వైద్య ఖర్చులు భరిస్తాం.. వారి కుటుంబ పోషణ చూస్తామని సిగాచీ పరిశ్రమ తరపున కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటించారు. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదని తెలిపారు. ప్రభుత్వ విచారణ నివేదిక కోసం ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు. పరిశ్రమలో మూడు నెలల పాటు(90 రోజులు) కార్యకలాపాలు నిలిపివేస్తున్నట్లు వివనేక్ కుమార్ ప్రకటించారు.

# పోస్టల్ సేవలు సద్వినియోగం చేసుకోండి




**అల్లూరి జిల్లా (ఆకాంక్ష న్యూస్) జూలై 2:** అల్లూరి జిల్లా పాడేరు మండలం సలుగు పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి గ్రామాల వారికి ఈ అకాల వర్షం కారణాల అయినప్పటికీ యధావిధిగా పోస్టల్ సేవలు సద్వినియోగం చేసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తూ,బిపి ఎం జంబు నాగేంద్ర, అదేవిధంగా రన్నర్ అమర్ బా తిరుపతి నాయుడు కూడా పోస్టల్ ఎకౌంటు సేవలు సలువు పంచాయతీలో ఉన్నటువంటి గ్రామాల లో సెల్ టవర్ సిగ్నల్ ఉన్నట్లయితే మీ గ్రామానికి వచ్చి పోస్టర్లు ఎకౌంట్లు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని, మండలంలో సలుగు పంచాయతీలో ప్రతి ఇంట పోస్టల్ ఖాతాలు, ప్రతి పోస్టల్ సేవలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం, పోస్టల్ శాఖ సేవలు సద్వినియోగం చేసుకోండి, అన్ని రకాల సేవలు అందుబాటులోకి వచ్చింది, సెల్ సిగ్నల్ ఉన్న అన్ని ప్రాంతాల్లో ఇంటింటికి సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం, అని తెలియజేశారు.

# పి. గొందురు,గండి పోశమ్మ అమ్మవారి "హుండీ లెక్కింపు"



**దేవీపట్నం మండలం, " (ఆకాంక్ష న్యూస్) " న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలంలో పి.గొందూరు గ్రామంలో వెలసిన, గండి పోశమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద గోదావరి నీటి మట్టం అకస్మాత్తుగా అదికంగా పెరుగుచున్న కారణంగా అమ్మవారి ఆలయం లోనికి ప్రవేశించే అవకాశం ఉన్నందున అత్యవసరంగా అమ్మ వారి హుండీలు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు మరియు వివిధ ప్రభుత్వ శాఖలు అధికారులు గ్రామస్తులు తదితరుల సమక్షంలో ఈ రోజు జూలై 02. తేదీ న మధ్యాహ్నం 12.30 కి తెరిచి లెక్కించగా, 40రోజులకు గాను భక్తులు సమర్పించిన కానుకలు (నగదు)1,2,490/-రూపాయలు మొత్తం భక్తులు సమర్పించియున్నారు,అని దేవాలయ కార్యనిర్వాహన అధికారి, "ప్రజాగర్జన" పత్రిక ముఖంగా తెలియజేయడమైనది.

# 2దశాబ్దాలు కావొస్తున్న.. తీరని పోలవరం నిర్వశితుల కష్టాలు.(సి పి ఎం)




**దేవిపట్నం మండలం,"(ఆకాంక్ష న్యూస్)" న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా,దేవీపట్నం మండలంలో ఉన్న పోలవరం నిర్వాసితుల సుమారు 46 గ్రామలా ఆర్ అండ్ ఆర్ కాలనీలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని రంపచోడవరం ఐటీడీఏ లో ఆందోళన. పెండింగ్లో ఉన్న భూములకు నష్టపరిహారం చెల్లించాలని. నిర్వాసిత కాలనీలలో మంచినీటి సమస్య పరిష్కరించాలని, ఖాళీ బిందెలతో నిరసన. వారం రోజుల్లో మంచినీటి సమస్య పరిష్కరిస్తానని ఐటీడీఏ పిఓ హామీ. భూమికి,భూమి 18 సంవత్సరాలనుండి నలుగుతున్న సమస్యలు పై అధికారులకు విన్నవిస్తానని ఐ టి డి ఎ. పిఒ హామీ. 2013 భూ.సే. చట్టం ప్రకారం 46 గ్రామాల నిర్వాసితులకు, ఆర్ అండ్ ఆర్. ప్యాకేజీ, 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు, ప్యాకేజీ ఇప్పించాలి. వారంలో ఒక సమస్య కూడా పరిష్కరించకపోతే, నిర్వశితుల తరపున ఐటీడీఏ ముట్టడిస్తాం అని సిపిఎం రంపచోడవరం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ వాణిశ్రీ "ప్రజా గర్జన" పత్రిక ముఖంగా,హెచ్చరిక చేశారు.ఈ కార్యక్రమంలో పోలవరం ముంపు నిర్వసితులతో,, కంభం శాంతి రాజు (సి పి ఎం ) పాల్గొన్నారు.

# తుఫాన్ ధాటికి కుప్పకూలిన ఇల్లు: నష్టపరిహారం కోసం మంగలపాలెం బాధితుల వేడుకోలు



**అల్లూరి జిల్లా, (ఆకాంక్ష న్యూస్) ప్రతినిధి, జూన్ 2:** అల్లూరి జిల్లా జీకే. వీధి మండలం దేవరపల్లి పంచాయతీకి చెందిన మంగనాపాల్లం గ్రామం,అల్లూరి జిల్లాలో గత కొద్దిరోజులుగా అతలాకుతలం చేసిన తుఫాన్ ధాటికి అనేక గ్రామాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఈ తుఫాన్ కారణంగా మంగలపాలెం కట్టు వీధిలో నివాసముంటున్న మర్రి కామేశ్వరరావు ఇల్లు పూర్తిగా కూలిపోయింది. చిత్రంలో కనిపించిన విధంగా, కామేశ్వరరావు కుటుంబం తమ కూలిపోయిన ఇంటి ముందు నిస్సహాయంగా నిలబడి ఉంది. ఇంటి పైకప్పు పూర్తిగా ధ్వంసమై, గోడలు కూలిపోయాయి. ఇంటి సామాన్లు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. తుఫాన్ బీభత్సం ఈ కుటుంబాన్ని నిరాశ్రయులను చేసింది. ఈ సందర్భంగా మర్రి కామేశ్వరరావు మాట్లాడుతూ, తుఫాన్ కారణంగా తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం వెంటనే తమను ఆదుకోవాలని వేడుకున్నారు. తమకు నష్టపరిహారం అందించి, తిరిగి ఇల్లు నిర్మించుకునేందుకు సహాయం చేయాలని కోరారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం సహాయక చర్యలు ముమ్మరం చేయాలని, నష్టపోయిన కుటుంబాలకు వెంటనే నష్టపరిహారం అందించి, వారికి అండగా నిలవాలని స్థానికులు కోరుతున్నారు. మంగలపాలెం కట్టు వీధిలో మర్రి కామేశ్వరరావు వంటి అనేక కుటుంబాలు తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నాయి. ప్రభుత్వం ఈ బాధితుల మొర ఆలకించి తక్షణ సహాయం అందించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# భారీ వర్షాలు అప్రమత్తంగా ఉండాలని శంకడ జనసేన అధ్యక్షుడు ఊలం ఈశ్వర్ రావు పిలుపు



**(ఆకాంక్ష న్యూస్) ప్రతినిధి, జీకే. వీధి జూన్ 2:** అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలం కేంద్రాలలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శంకడ పంచాయతీ జనసేన అధ్యక్షుడు ఊలం ఈశ్వర్ రావు విజ్ఞప్తి చేశారు. వర్షాల కారణంగా విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని, ముఖ్యంగా నీటి నిల్వలు దోమల ఉత్పత్తికి ఆవాసాలుగా మారతాయని ఆయన హెచ్చరించారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు, వాతావరణంలో మార్పుల వల్ల వైరల్ ఫీవర్స్ ప్రబలుతున్నాయి. దీంతో పాటు, దోమకాటు ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశాలున్నాయి. వర్షాల కారణంగా ఇళ్ల చుట్టూ పేరుకుపోయిన నీటి నిల్వలు దోమలకు పునరుత్పత్తి కేంద్రాలుగా మారుతాయి.ఈ నేపథ్యంలో, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం ద్వారా ఈ జ్వరాల బారిన పడకుండా రక్షణ పొందవచ్చని ఊలం ఈశ్వర్ రావు సూచించారు. ఇంటి పరిసరాల్లోని నీటి నిల్వలను తొలగించడం అత్యవసరం. ఖాళీ సీసాలు, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ వస్తువులు, పాత టైర్లు, రుబ్బురోలు వంటి వాటిలో నీరు నిల్వ ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుంది. చిన్న చిన్న వస్తువులలో నిల్వ ఉండే నీరు కూడా దోమల వృద్ధికి కారణమవుతుంది. వారం రోజుల కన్నా ఎక్కువ కాలం నిల్వ ఉండే నీటిలో లార్వాలు ఏర్పడి, 12 రోజుల వ్యవధిలో దోమలుగా మారతాయి. ఈ దోమల కాటు ద్వారా విష జ్వరాలు ప్రబలుతాయి.దోమల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఈశ్వర్ రావు ఉద్ఘాటించారు. స్థానిక సంస్థలు ప్రతి శుక్ర, మంగళ వారాల్లో నిర్వహించే డ్రై డే కార్యక్రమాల్లో ప్రజలు తప్పనిసరిగా పాల్గొనాలి. దోమల ఉత్పత్తికి నిల్వ నీటి వనరులే ప్రధాన కారణం కాబట్టి, వాటిని తొలగించడం చాలా కీలకం. ఈ చర్యల్లో భాగంగా స్థానిక సంస్థల మలేరియా విభాగం ఆధ్వర్యంలో యాంటీ లార్వా ఆపరేషన్ బృందాలు ఇంటింటి తనిఖీలు చేపట్టాలని, ఇంటి పరిసరాల్లోని నీటి నిల్వలను గుర్తించి తొలగించాలని ఆయన కోరారు. ఈ ప్రక్రియను ప్రతి వారం ఎవరికి వారు చేపట్టడం ద్వారా దోమ కాటు నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు.దోమ కాటు వేసిన ఏడు రోజుల్లో జ్వరం వస్తే, వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలని ఈశ్వర్ రావు సూచించారు. మలేరియా నిర్ధారణ అయితే 15 రోజుల పాటు వైద్యం పొందాల్సి ఉంటుంది. మలేరియా నిర్ధారణ కాకపోతే, వైద్యుడి సూచన మేరకు చికిత్స పొందాలి. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ తో పాటు అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాల్లో చేయించుకోవచ్చు.అందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వర్షాకాలంలో వచ్చే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని ఊలం ఈశ్వర్ రావు పిలుపునిచ్చారు.

## పోస్టల్ సేవలు సద్వినియోగం చేసుకోండి




**అల్లూరి జిల్లా ఆకాంక్ష జూలై 2:** అల్లూరి జిల్లా పాడేరు మండలం సలుగు పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి గ్రామాల వారికి ఈ అకాల వర్షం కారణాల అయినప్పటికీ యధావిధిగా పోస్టల్ సేవలు సద్వినియోగం చేసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తూ,బిపి ఎం జంబు నాగేంద్ర, అదేవిధంగా రన్నర్ అమర్ బా తిరుపతి నాయుడు కూడా పోస్టల్ ఎకౌంటు సేవలు సలువు పంచాయతీలో ఉన్నటువంటి గ్రామాల లో సెల్ టవర్ సిగ్నల్ ఉన్నట్లయితే మీ గ్రామానికి వచ్చి పోస్టర్లు ఎకౌంట్లు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని, మండలంలో సలుగు పంచాయతీలో ప్రతి ఇంట పోస్టల్ ఖాతాలు, ప్రతి పోస్టల్ సేవలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం, పోస్టల్ శాఖ సేవలు సద్వినియోగం చేసుకోండి, అన్ని రకాల సేవలు అందుబాటులోకి వచ్చింది, సెల్ సిగ్నల్ ఉన్న అన్ని ప్రాంతాల్లో ఇంటింటికి సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం, అని తెలియజేశారు.

## పి. గొందురు,గండి పోశమ్మ అమ్మవారి “హుండీ లెక్కింపు”



**దేవీపట్నం మండలం, “ఆకాంక్ష “ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలంలో పి.గొందూరు గ్రామంలో వెలసిన, గండి పోశమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద గోదావరి నీటి మట్టం అకస్మాత్తుగా అదికంగా పెరుగుచున్న కారణంగా అమ్మవారి ఆలయం లోనికి ప్రవేశించే అవకాశం ఉన్నందున అత్యవసరంగా అమ్మ వారి హుండీలు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు మరియు వివిధ ప్రభుత్వ శాఖలు అధికారులు గ్రామస్తులు తదితరుల సమక్షంలో ఈ రోజు జూలై 02. తేదీ న మధ్యాహ్నం 12.30 కి తెరిచి లెక్కించగా, 40రోజులకు గాను భక్తులు సమర్పించిన కానుకలు (నగదు)1,2,490/-రూపాయలు మొత్తం భక్తులు సమర్పించియున్నారు,అని దేవాలయ కార్యనిర్వాహన అధికారి, “ప్రజాగర్జన” పత్రిక ముఖంగా తెలియజేయడమైనది.

## 2దశాబ్దాలు కావొస్తున్న.. తీరని పోలవరం నిర్వశితుల కష్టాలు.(సి పి ఎం)




**దేవిపట్నం మండలం," ఆకాంక్ష " న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా,దేవీపట్నం మండలంలో ఉన్న పోలవరం నిర్వాసితుల సుమారు 46 గ్రామలా ఆర్ అండ్ ఆర్ కాలనీలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని రంపచోడవరం ఐటీడీఏ లో ఆందోళన. పెండింగ్లో ఉన్న భూములకు నష్టపరిహారం చెల్లించాలని. నిర్వాసిత కాలనీలలో మంచినీటి సమస్య పరిష్కరించాలని, ఖాళీ బిందెలతో నిరసన. వారం రోజుల్లో మంచినీటి సమస్య పరిష్కరిస్తానని ఐటీడీఏ పిఓ హామీ. భూమికి,భూమి 18 సంవత్సరాలనుండి నలుగుతున్న సమస్యలు పై అధికారులకు విన్నవిస్తానని ఐ టి డి ఎ. పిఒ హామీ. 2013 భూ.సే. చట్టం ప్రకారం 46 గ్రామాల నిర్వాసితులకు, ఆర్ అండ్ ఆర్. ప్యాకేజీ, 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు, ప్యాకేజీ ఇప్పించాలి. వారంలో ఒక సమస్య కూడా పరిష్కరించకపోతే, నిర్వశితుల తరపున ఐటీడీఏ ముట్టడిస్తాం అని సిపిఎం రంపచోడవరం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ వాణిశ్రీ “ప్రజా గర్జన” పత్రిక ముఖంగా,హెచ్చరిక చేశారు.ఈ కార్యక్రమంలో పోలవరం ముంపు నిర్వసితులతో,, కంభం శాంతి రాజు (సి పి ఎం ) పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్‌కు అభినందనలు తెలిపిన రీమాల రాజేశ్వరి



**ఆకాంక్ష న్యూస్ జీకే. వీధి జూలై 2:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పి.వి.ఎన్. మాధవ్‌కు అల్లూరి జిల్లా, గూడెం కొత్త వీధి మండలం, గూడెం కొత్త వీధి ఎంపీటీసీ రీమాల రాజేశ్వరి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రీమాల రాజేశ్వరి మాట్లాడుతూ, జాతీయ కౌన్సిల్ సభ్యులుగా అల్లూరి జిల్లాకు చెందిన కురుస ఉమామహేశ్వరరావు, పాంగి రాజారావు అనే ఇద్దరు గిరిజన రాజకీయ నాయకులను కేంద్రం నియమించడం సంతోషించదగ్గ విషయమన్నారు. రాజకీయాలలో అపార అనుభవం కలిగిన రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, అలాగే అల్లూరి జిల్లాకు చెందిన ఉమామహేశ్వరరావు, పాంగి రాజారావు, మరియు కృష్ణారావు అల్లూరి జిల్లాలో భారతీయ జనతా పార్టీకి మూల స్తంభాలని ఆమె పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

## తుఫాన్ ధాటికి కుప్పకూలిన ఇల్లు: నష్టపరిహారం కోసం మంగలపాలెం బాధితుల వేడుకోలు



**అల్లూరి జిల్లా,ఆకాంక్ష న్యూస్ ప్రతినిధి, జూన్ 2:** అల్లూరి జిల్లా జీకే. వీధి మండలం దేవరపల్లి పంచాయతీకి చెందిన మంగనాపాల్లం గ్రామం,అల్లూరి జిల్లాలో గత కొద్దిరోజులుగా అతలాకుతలం చేసిన తుఫాన్ ధాటికి అనేక గ్రామాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఈ తుఫాన్ కారణంగా మంగలపాలెం కట్టు వీధిలో నివాసముంటున్న మర్రి కామేశ్వరరావు ఇల్లు పూర్తిగా కూలిపోయింది. చిత్రంలో కనిపించిన విధంగా, కామేశ్వరరావు కుటుంబం తమ కూలిపోయిన ఇంటి ముందు నిస్సహాయంగా నిలబడి ఉంది. ఇంటి పైకప్పు పూర్తిగా ధ్వంసమై, గోడలు కూలిపోయాయి. ఇంటి సామాన్లు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. తుఫాన్ బీభత్సం ఈ కుటుంబాన్ని నిరాశ్రయులను చేసింది. ఈ సందర్భంగా మర్రి కామేశ్వరరావు మాట్లాడుతూ, తుఫాన్ కారణంగా తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం వెంటనే తమను ఆదుకోవాలని వేడుకున్నారు. తమకు నష్టపరిహారం అందించి, తిరిగి ఇల్లు నిర్మించుకునేందుకు సహాయం చేయాలని కోరారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం సహాయక చర్యలు ముమ్మరం చేయాలని, నష్టపోయిన కుటుంబాలకు వెంటనే నష్టపరిహారం అందించి, వారికి అండగా నిలవాలని స్థానికులు కోరుతున్నారు. మంగలపాలెం కట్టు వీధిలో మర్రి కామేశ్వరరావు వంటి అనేక కుటుంబాలు తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నాయి. ప్రభుత్వం ఈ బాధితుల మొర ఆలకించి తక్షణ సహాయం అందించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## భారీ వర్షాలు అప్రమత్తంగా ఉండాలని శంకడ జనసేన అధ్యక్షుడు ఊలం ఈశ్వర్ రావు పిలుపు




**ఆకాంక్ష న్యూస్ ప్రతినిధి, జీకే. వీధి జూన్ 2:** అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలం కేంద్రాలలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శంకడ పంచాయతీ జనసేన అధ్యక్షుడు ఊలం ఈశ్వర్ రావు విజ్ఞప్తి చేశారు. వర్షాల కారణంగా విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని, ముఖ్యంగా నీటి నిల్వలు దోమల ఉత్పత్తికి ఆవాసాలుగా మారతాయని ఆయన హెచ్చరించారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు, వాతావరణంలో మార్పుల వల్ల వైరల్ ఫీవర్స్ ప్రబలుతున్నాయి. దీంతో పాటు, దోమకాటు ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశాలున్నాయి. వర్షాల కారణంగా ఇళ్ల చుట్టూ పేరుకుపోయిన నీటి నిల్వలు దోమలకు పునరుత్పత్తి కేంద్రాలుగా మారుతాయి. ఈ నేపథ్యంలో, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం ద్వారా ఈ జ్వరాల బారిన పడకుండా రక్షణ పొందవచ్చని ఊలం ఈశ్వర్ రావు సూచించారు. ఇంటి పరిసరాల్లోని నీటి నిల్వలను తొలగించడం అత్యవసరం. ఖాళీ సీసాలు, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ వస్తువులు, పాత టైర్లు, రుబ్బురోలు వంటి వాటిలో నీరు నిల్వ ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుంది. చిన్న చిన్న వస్తువులలో నిల్వ ఉండే నీరు కూడా దోమల వృద్ధికి కారణమవుతుంది. వారం రోజుల కన్నా ఎక్కువ కాలం నిల్వ ఉండే నీటిలో లార్వాలు ఏర్పడి, 12 రోజుల వ్యవధిలో దోమలుగా మారతాయి. ఈ దోమల కాటు ద్వారా విష జ్వరాలు ప్రబలుతాయి.దోమల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఈశ్వర్ రావు ఉద్ఘాటించారు. స్థానిక సంస్థలు ప్రతి శుక్ర, మంగళ వారాల్లో నిర్వహించే డ్రై డే కార్యక్రమాల్లో ప్రజలు తప్పనిసరిగా పాల్గొనాలి. దోమల ఉత్పత్తికి నిల్వ నీటి వనరులే ప్రధాన కారణం కాబట్టి, వాటిని తొలగించడం చాలా కీలకం. ఈ చర్యల్లో భాగంగా స్థానిక సంస్థల మలేరియా విభాగం ఆధ్వర్యంలో యాంటీ లార్వా ఆపరేషన్ బృందాలు ఇంటింటి తనిఖీలు చేపట్టాలని, ఇంటి పరిసరాల్లోని నీటి నిల్వలను గుర్తించి తొలగించాలని ఆయన కోరారు. ఈ ప్రక్రియను ప్రతి వారం ఎవరికి వారు చేపట్టడం ద్వారా దోమ కాటు నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు.దోమ కాటు వేసిన ఏడు రోజుల్లో జ్వరం వస్తే, వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలని ఈశ్వర్ రావు సూచించారు. మలేరియా నిర్ధారణ అయితే 15 రోజుల పాటు వైద్యం పొందాల్సి ఉంటుంది. మలేరియా నిర్ధారణ కాకపోతే, వైద్యుడి సూచన మేరకు చికిత్స పొందాలి. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ తో పాటు అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాల్లో చేయించుకోవచ్చు.అందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వర్షాకాలంలో వచ్చే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని ఊలం ఈశ్వర్ రావు పిలుపునిచ్చారు.

## మాధవ్ రాక జంఝావతికి మంచి తరణం...!



**ఆకాంక్ష న్యూస్ మన్యం జిల్లా. జులై 02.** జిల్లా అధ్యక్షుడితో కలిసి ఆశాభావాన్ని వ్యక్తంచేసిన జంఝావతి సాధన సమితి కార్యాచరణ కన్వీనర్ విజయవాడ:భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా పివిఎన్ మాధవ్ రాకతో జంఝావతికి మంచి తరుణం రానందనే ఆశాభావాన్ని జంఝావతి సాధన సమితి కార్యాచరణ కన్వీనర్, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు వ్యక్తం చేశారు. ఈ మేరకు పార్వతీపురం మన్యం జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాస్ తో కలిసి పివిఎన్ మాధవ్ కు విజయవాడలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన ఉన్న మాధవ్ రాకతో నీటి వనరులకు మోక్షం కలిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా జంఝావతికి సంబంధించి ఒడిస్సా వివాదం పరిష్కారం నిమిత్తం ఆంధ్రాలో ఒడిస్సాలో కేంద్రంలో బిజెపి అనుకూల పార్టీలు అధికారంలో ఉండటం వల్ల జంఝావతి సమస్య పరిష్కారం అవుతుందన్న ఆశతో ఉన్నామన్నారు. గతంలో విశాఖపట్నంలో పివిఎన్ మాధవ్ ను చెరువులకు సంబంధించి, జంఝావతి కి సంబంధించిన సమస్యలను చర్చించడం జరిగిందన్నారు. అవకాశం వచ్చేటప్పుడు సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని మాధవ్ తమకు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు పివిఎన్ మాధవ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కావడంతో తమ ఆశలు చిగురించాయన్నారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు దృష్టిలో తమ సమస్యలను ఉంచినట్లు తెలిపారు. తమ సమితి ప్రతినిధులతో కలిసి పివిఎన్ మాధవ్ కు ప్రాతినిధ్యం చేయనున్నామన్నారు. ఈ మేరకు పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన బిజెపి నాయకులు సహకరించాలని కోరారు. ఈ మేరకు విజయవాడలో పార్వతీపురం మండలం జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు తో సమస్యలు చర్చించి, నూతనంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన పివిఎన్ మాధవ్ కు శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం,ఆకాంక్ష జులై 02** రాష్ట్రంలో నిరుపేదల పక్షాన నిలిచిన ఏకైక పార్టీ కూటమి ప్రభుత్వమని,వారి సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.బుధవారం రామచంద్రపురం ఒకటో వార్డు కొత్తూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.గత వైసిపి పాలన వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంత ఆశాజనకంగా లేనప్పటికీ పేదల సంక్షేమం పట్ల, అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ప్రతినెల ఒకటో తేదీ దాటకుండా,అవసరమైతే ఒకరోజు ముందుగానే అర్హులందరికీ ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు.గత వైసిపి ఐదేళ్ల పాలనలో ఆర్థిక స్థితి అంధకారంలోకి వెళ్లిందని,ఆ పరిస్థితులను అధిగమించి సుపరిపాలన అందిస్తున్నామన్నారు. ఎన్నికల హామీలో భాగంగా పింఛన్లను పెంచి కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు.దేశ చరిత్రలో అత్యధికంగా పింఛన్లు ఇచ్చే రాష్ట్రం ఆంధ్ర కావడం గర్వకారణమన్నారు. సుమారు 64 లక్షల మంది అర్హులకు ఏడాదికి 34 వేల కోట్లు పింఛన్లు రూపంలో పంపిణీ చేస్తున్నామన్నారు. ఇది దేశ చరిత్రలోనే ఒక రికార్డుగా లిఖించవచ్చు అన్నారు.పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు అందించి ఆయా కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా పాటిస్తూ ప్రజా మన్ననలు పొందుతున్నా మన్నారు. ప్రజా సంక్షేమం విషయంలో రాజీ పడే ధోరణి లేదని,అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ వెల్లడించారు. మంత్రి సుభాష్ వెంట జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, కాకినాడ రామారావు, కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.